

7

# పూలే దేశానికి దిక్సూచి

- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి బాపూలే..
- నేడు జ్యోతిబాపూలే జయంతి

రెండు బైకులు ఢీకొని

# ఇద్దరి దుర్మరణం

11లో



- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు
- ఒకరి పరిస్థితి విషమం..
- ఇంద్రవెల్లి మండలం ధనోరా (బి) గ్రామ సమీపంలోని పిప్రి ఎక్స్ రోడ్డు మూల మలుపు వద్ద రోడ్డు ప్రమాదం..


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 11 ఏప్రిల్ 2025 | ■ 13 పేజీలు




- ప్లాస్టిక్ కట్టడి ఎలా...?
- విచ్చల విడిగా కవర్లు, ప్లాస్టిక్ వస్తువులు వినియోగం..
- నియంత్రించడంలో మున్సిపాలిటీల నిర్లక్ష్యం
- కవర్లు తిని మూగజీవాల మృత్యువాత
- నిబంధనలు పాటించని వ్యాపారులు..
- అధికారుల ఉదాసీనతే కారణమా?
- గతంలో తనిఖీ అధికారులపై దాడుల సంఘటనలు

# ప్లాస్టిక్ నిషేధంపై ఉక్కుపాదమేది..?

7లో

మంచిర్యాల నగరంతో పాటు జిల్లాలోని లక్సెట్టిపేట, క్యాతన్‌పల్లి, మందమర్రి, చెన్నూరు, బెల్లంపల్లి మున్సిపాలిటీల్లో పెద్ద ఎత్తున ప్లాస్టిక్ వినియోగం జరుగుతోంది. ప్లాస్టిక్ కవర్లు, వస్తువులను వ్యాపారులు విచ్చలవిడిగా విక్రయిస్తుండగా, వినియోగదారులు సైతం వాటిని విరివిగా వాడుతున్నారు. మంచిర్యాల నగర పాలక సంస్థ పరిధిలో ప్రతీ రోజు చెత్త సేకరణలో సగానికంటే ఎక్కువ ప్లాస్టిక్ వస్తువులే లభిస్తున్నాయి. ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించినా.. కొంత మంది వ్యాపారులు మాత్రం యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. ఇదంతా తెలిసినా సంబంధిత శాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానలు వ్యక్తమవుతున్నాయి. ప్లాస్టిక్ ద్వారా అనేక ఆరోగ్యపరమైన సమస్యలు వస్తాయని ప్రజలకు తెలినప్పటికీ వాటినే వాడుతున్నారు.



ట్రాఫిక్ సమస్య..

# తలెత్తకుండా చూడండి

- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి ఎండ తీవ్రత నుంచి ఉపశమనానికి కూలింగ్ కంటి అద్దాల అందజేత
- సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి
- ట్రాఫిక్ సిఐ, సిబ్బందితో ఎస్పీ సమీక్షా సమావేశం..

13

SP distributes sunglasses



ట్రాఫిక్ సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ విధులను నిర్వర్తించాలని, ఒకవేళ ప్రజలు దురుసుగా ప్రవర్తిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. గురువారం ట్రాఫిక్ సిబ్బందితో ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించి ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై దిశ నిర్దేశం చేశారు. ఎండా కాలంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి ఎండ తీవ్రతను తట్టుకునేలా నాణ్యతతో కూడిన కూలింగ్ గ్లాస్‌లను ఎస్పీ అందజేశారు.

ఈ నెల 24 నుంచి

# వేసవి సెలవులు



విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రంలో ఎండలు మండిపోతున్న వేళ ఈనెల 24 నుంచి ప్రభుత్వ, ప్రైయివేట్, ఎయిడెడ్ స్కూళ్లకు వేసవి సెలవులు ఇస్తున్నట్లు గురువారం ప్రకటించింది.



5

# పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

## పోషకాహారం అందించేందుకే పోషణ్ అభియాన్

అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు, గర్భిణులకు, 12 ఏళ్లలోపు యువతులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. వేయి రోజుల పోషణ్ అభియాన్, పోషణ పక్షం 2025లో భాగంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం నార్నూరు మండలంలోని నడంగూడ గ్రామం మినీ అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ పక్షంలో రక్తహీనత, హ్యాండ్ వాష్ అంశాలపై ఆయన గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

# గాలివాన బీభత్సం

## పంటలు వర్షార్పణం

- పలుచోట్ల వడగండ్లు
- తడిసిన ధాన్యం రాశులు
- దెబ్బతిన్న వరి, మొక్కజొన్న
- నేలరాలిన మామిడి
- నెలకొరిగిన చెట్లు, స్తంభాలు విద్యుత్‌కు అంతరాయం
- మరో రెండు రోజులు వర్షాలు
- రైతులను వెంటాడుతున్న అకాల వర్షాలు

FARMERS LOSS DUE TO HEAVY RAIN

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అకాల వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. గతవారం రోజులుగా వానలు కురుస్తుండడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. గురువారం సాయంత్రం నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పలుచోట్ల కురిసిన వర్షానికి చెట్లు, స్తంభాలు నేలకొరిగాయి. వరి దెబ్బతింది. విక్రయాల కోసం ఉంచిన వరి ధాన్యం పలుచోట్ల వర్షానికి కొట్టుకుపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ముథోల్, కుంటాల మండలంలో కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న తడిసిముద్దయింది.. మొత్తంమీద అకాల వర్షాలు రైతులకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి.



5



## తాగునీటి సమస్యలు తలెత్తకుండ
# ముందస్తు చర్యలు

**అమృత్ 2.0 నిర్మాణ పనులను పరిశీలించిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)** వేసవిలో జిల్లాలో ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చున్నంబట్టివాడ, నస్పూర్‌లోని 23వ వార్డు, శ్రీరాంపూర్, ఆర్కె-6, శ్రీరాంపూర్ బస్టాండ్, సీతారాంపల్లి ప్రాంతాలలో కొనసాగుతున్న అమృత్ 2.0 నిర్మాణ పనులను మంచిర్యాల నగర పాలక సంస్థ కమీషనర్ శివాజీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో జిల్లాలోని ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్యలు లేకుండా కార్యచరణ ప్రకారంగా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతి ఇంటికి శుద్ధజలం అందించడం జరుగుతుందని, మిషన్ భగీరథ పథకం అందుబాటులో లేని ప్రాంతాలలో నీటి ట్యాంకర్లు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మోటార్లు, నీటి ట్యాంకుల మరమ్మత్తులు, పైప్ లైన్ల లీకేజీ సమస్యలపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి తక్షణమే పరిష్కరించి నీటి సరఫరాను పునఃరుద్ధరించాలని తెలిపారు. అమృత్ 2.0లో భాగంగా నీటి ట్యాంక్ లు, మోటార్లు, పైప్ లైన్ల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంజూరైన సి.సి. రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల మహాప్రస్థానంను సందర్శించి సౌకర్యాలు, కొనసాగుతున్న పనులను పరిశీలించారు. పనులను తక్షణమే పూర్తి చేసి, మహాప్రస్థానానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నీరు, విద్యుత్, ఇతర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## బెల్ట్ షాపులపై దాడులు
# పట్టుబడిన గంజాయి

**బోథ్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)** మండలంలోని కౌట(బి), ధన్నూర్ గ్రామాలలో ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు గురువారం టాస్క్ ఫోర్స్ పోలీసులు బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి మద్యం పట్టుకున్నట్లు సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కౌట గ్రామంలో 690 మద్యం బాటిళ్లు వీటి విలువ రూ.90000 ఉంటుందని, దన్నూర్ గ్రామంలో 587 మద్యం బాటిల్ లు వీటి విలువ లక్ష ముప్పై నాలుగు వేల రూపాయలు ఉంటుందని, బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై, వీడీసీకి చెందిన వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అంతేగాకుండా వీడీసీ పేరు మీద ప్రైవేట్‌గా వేలం వేయడం, డబ్బులు వసూలు చేయడం చేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని దేరా గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా గంజాయి అమ్ముతూనికి బోథ్ మార్కెట్ దగ్గర ఉండగా విశ్వసనీయ సమాచారం మేరకు అతనిని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. అతని దగ్గర 125 గ్రాముల గంజాయి లభ్యమైనట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐ భోజన్న, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)** విద్యుత్ ప్రమాదాల పట్ల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల డివిజనల్ ఇంజనీర్ కైసర్ అన్నారు. గురువారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో సిబ్బందికి విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డివిజనల్ ఇంజనీర్ కైసర్ మాట్లాడుతూ.. విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాలపై నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, టెక్నీకల్ ఇంజనీర్ సుబ్బలక్ష్మి, క్యాతనపల్లి, హాజీపూర్, నస్పూర్ ఏఇలు మహేందర్ రెడ్డి, ప్రభాకర్, రామచందర్, సబ్ ఇంజనీర్లు రవి, సుదేష్న, శిరీష్ పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిబా పూలేకు
# భారతరత్న ప్రకటించాలి

**జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు**

**మంచిర్యాల, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)** సమసమాజ స్థాపకుడు జ్యోతిబాపూలేకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. గురువారం అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. దేశ స్వతంత్రానికి ముందే సమాజంలో అంటరానితనం నిర్మూలన, కుల వివక్షపై పోరాటం చేసిన వ్యక్తి, మూఢ నమ్మకాలు రాజ్యమేలుతున్న రోజుల్లో మూఢనమ్మకాలపై ప్రజలను చైతన్యవంతులను చేసిన వ్యక్తి, సతీసహగమనం, బాల్య వివాహాలు, వితంతు వివాహాల నిర్మూలనకు పాటుపడి తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన గొప్ప సంఘ సంస్కర్తకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన గుర్తింపు ఇవ్వకపోవడం బీసీలపై వివక్షగా భావిస్తున్నామన్నారు. ఇప్పటికైనా జ్యోతిబాపూలే జయంతిని వర్ధంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు ప్రాంగణంలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు చెలిమెల అంజన్న, బండా సతీష్, బోడంకి కుమార్, గోలివాడ వంశీ, అంకం సతీష్ పాల్గొన్నారు.

# పండింగ్ యార్డు తరలింపును మరిచిన ఎమ్మెల్యే



**బీజేపీ జిల్లా నాయకులు రఘునాథ్**

**మంచిర్యాల, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)** ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత దంపింగ్ యార్డును ఆండాలమ్మ కాలనీ నుంచి తరలిస్తానని హామీ ఇచ్చిన ప్రేమ్‌సాగర్ రావు, గెలిచి 15 నెలలైనా పట్టించుకోవడంలేదని బిజెపి సీనియర్ నాయకులు రఘునాథ్ వెరబెల్లి విమర్శించారు. బీజేపీ స్థాపన దివస్ సందర్భంగా మంచిర్యాల పట్టణం అండాలమ్మ కాలనీలో గురువారం పట్టణ అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన బస్తీ ఛలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ఇక్కడ ఉన్న డంపింగ్ యార్డు వలన ఎన్నో ఏండ్ల నుండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకోకపోవడంతో స్థానిక ప్రజలు, చిన్న పిల్లలు తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన 15 రోజుల్లో దంపింగ్ యార్డు తరలిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా ఇప్పటికీ ఈ సమస్యపై ఎలాంటి స్పందన లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, నాయకులు మాదవరపు వెంకట రమణ రావు, పచ్చ వెంకటేశ్వర్లు, స్వప్న రాణి, బియ్యాల సతీష్ రావు, మెట్టుపల్లి జయరామ రావు, వెముల దుర్గా ప్రసాద్, బూర్ల చిరంజీవి, తూటి సరస్వతి, నాగుల రాజన్న, ఎల్కపల్లి పవన్ పాల్గొన్నారు.

# గుండెపోటుతో కండక్టర్ మృతి



**జన్నారం, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)** మండలంలోని మొర్రిగూడ గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ భుఖ్య రమేష్(44)గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. రమేష్ గత ఐదు సంవత్సరాలుగా, ఉట్నూర్ టీఎస్ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం ద్యూటీ చేసుకొని ఇంటికి వచ్చి రాత్రి పడుకొని తెల్లవారు జామున ఛాతిలో నొప్పి వస్తుందని భార్యకు తెలియజేయగా మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

# రేషన్ కార్డులు, ఇళ్ల పట్టాలు ఇవ్వాలి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)** పట్టణంలోని సింగరేణి క్వార్టర్లకు చెందిన లబ్ధిదారులకు పెండింగ్ లో ఉన్న పట్టాలు, రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో గురువారం బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణకు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు సింగరేణి పాత క్వార్టర్లలో నివసిస్తున్న వారికి డబ్బులు కట్టించుకుని కొంతమందికి జీవో నెంబర్ 76 ప్రకారం కొంతమందికి పట్టాలు ఇచ్చారని తెలిపారు. డబ్బులు చెల్లించిన ఇంకా కొంతమందికి పట్టాలు రాలేదని వాపోయారు. ఇంకా చాలామంది పాత సింగరేణి క్వార్టర్లో నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వలేదన్నారు. నామమాత్రపు రుసుము తీసుకొని అందరికీ జీవో నెంబర్ 58, 59 ప్రకారంగా అందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా అర్హులందరికీ రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలన్నారు. రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న సందర్భంగా అందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తే సన్నబియ్యం పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శులు బొంతల లక్ష్మీనారాయణ, బెల్లంపల్లి మండల కార్యదర్శి, మేకల రాజేశం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుండా చంద్రమాణిక్యం, బీకేఎంయూ జిల్లా కార్యదర్శి కొంకుల రాజేష్, పట్టణ సహాయ కార్యదర్శి, రామచందర్, పట్టణ కార్య వర్గ సభ్యులు, రత్నం రాజ్యం, పట్టణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 22వ తేదీ వరకు జరుగుతున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా మహిళా, శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షంపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ తో కలిసి హాజరై ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్వైజర్లు, పంచాయితీ కార్యదర్శులు, మెప్మా అధికారులు, యునిసెఫ్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు 15 రోజుల పాటు అంగన్ వాడి కేంద్రాలలో కొనసాగుతున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని, ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. మహిళ గర్భం దాల్చిన రోజు నుండి బిడ్డకు 2 సంవత్సరాల వయసు ఉండే వరకు గడిచే దశ బిడ్డ భవిష్యత్తును నిర్ణయిస్తుందని తెలిపారు. క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలలో కార్యక్రమాలు చేపట్టాలని, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నారు వారిని గుర్తించి వారికి సకాలంలో పౌష్టిక ఆహారం, అవసరమైన మందులు అందించి వారి ఆరోగ్య స్థితిగతులలో వృద్ధి తీసుకురావాలని తెలిపారు. గర్భిణులు ప్రతినెలా బరువు పరిశీలించుకోవాలని, సమయానుసారంగా అవసరమైన పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. పిల్లలలో మానసిక, శారీరక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పిల్లల బరువు, ఎత్తు, చుట్టుకొలతలు పరిశీలించి ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి సకాలంలో పౌష్టిక ఆహారం, మందులు అందించి సాధారణ స్థితికి తీసుకురావాలని తెలిపారు. ప్రాజెక్టు అధికారులు, సూపర్ వైజర్లు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తల సహకారంతో పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటుందని, అంగన్వాడీల ద్వారా మహిళలు, పిల్లల సంక్షేమానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, మెప్మా పి. డి. మోతిరామ్, ఐ సి డి ఎస్ ప్రాజెక్టు అధికారులు, సూపర్ వైజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతిలోగా

# విగ్రహ ఏర్పాటుకు చర్యలు

**మంచిర్యాల, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసే దిశగా అధికారులు చర్యలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో కొనసాగుతున్న అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులను మున్సిపల్ కార్పొరేషన్ డి. ఈ. మధుకర్తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ నెల 14న అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈలోగా విగ్రహ ఏర్పాటు కొరకు చర్యలు తీసుకోవాలని, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయంలో హుండీలు పగలగొట్టి నగదు చోరీ

**ఖానాపూర్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
మండలంలో రెండు చోట్ల గుడి హుండీలు పగలగొట్టి నగదు చోరీ చేసిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపిన వివరాల ప్రకారం... ఖానాపూర్ మున్సిపాలిటీలోని కొమరం భీమ్ చౌరస్తా వద్ద ఉన్న శ్రీమద్విరాట్‌వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో గుర్తు తెలియని దొంగలు గుడి తలుపులు, తాళాలు, పగలగొట్టి ఆభరణాలు, హుండీలోని నగదు సుమారు రూ. 5000 దొంగలించారు. మొత్తం విలువ 10,500 వరకు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. దాంతో పాటు మండలంలోని తర్లపాడు గ్రామ శివారుణ గల అగ్గి మల్లన్న గుడి తలుపులు, తాళాలు, హుండీ పగలగొట్టి,



గుడిలోని నగలు, నగదు సుమారు 3000 దొంగలించారు. 30 వేల వరకు ఉంటుందని, కామోజీ శ్రీనివాస్, ఏనుగుల చంద్రభూషణ్ రెడ్డి, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# గీత కార్మికుల భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
గీత కార్మికుల సంక్షేమం దిశగా ప్రభుత్వం రక్షణ చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం నాయక్ తో కలిసి కాటమయ్య రక్ష కిట్లపై శిక్షణ పూర్తి చేసుకొని అర్హత సాధించిన నైపుణ్యత గల గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా కాటమయ్య రక్ష కిట్లపై శిక్షణ అందించి అర్హత సాధించిన వారికి రక్షణ కిట్లను అందించడం జరిగిందని తెలిపారు. కాటమయ్య రక్షణ కిట్ల వినియోగంతో 80శాతం ప్రమాదాలను నివారించవచ్చని, గీత కార్మికులు రక్షణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ సిబ్బంది, గీత కార్మికులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# సద్వినియోగం చేసుకోవాలి

### దళారులను నమ్మిమోసపోవద్దు

### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
రైతులు తాము పండించే వరి ధాన్యాన్ని ప్రభుత్వం ప్రారంభించబోయే వరి కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ సభావత్ మోతిలాల్ సూచించారు. గురువారం బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల రైతు వేదికలో బెల్లంపల్లి నియోజకవర్గ స్థాయి రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి అడిషనల్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అందుకోవాలని దళాలకు అమ్మి మోసపోవద్దని పిలుపునిచ్చారు. బెల్లంపల్లిలో డివిజన్ సంబంధించిన రైతుల వరి ధాన్యాన్ని కొత్తగా ప్రారంభించబోయే వరి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేందుకు చేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయనున్నట్లు అడిషనల్ కలెక్టర్ సబావత్ మోతీలాల్ పేర్కొన్నారు. వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాల సిద్ధంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఆయన వెంట బెల్లంపల్లి ఆర్డీవో బి హరికృష్ణ, మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ డిఆర్ డిఓ కిషన్ బెల్లంపల్లి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ నరేందర్ ఎంపీడీవో మహేందర్ డి సి ఓ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో నేడు మహాత్మా జ్యోతిబాపూలే జయంతి

**మంచిర్యాల, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నేడు ఉదయం మహాత్మాజ్యోతిబాపూలే జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు, సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# నాణ్యమైన పనిముట్లు అందించాలి

**మంచిర్యాల, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
సింగరేణి యాజమాన్యం కార్మికులకు నాణ్యమైన పనిముట్లను అందించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం ఏరియాలోని కేకే 5 గనిని సందర్శించి, కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోల్ కటింగ్ డ్రిల్ రాడ్లు నాసిరకం వస్తున్నాయని, దీంతో డ్రిల్ చేసే సమయంలో ఇబ్బందిగా ఉందన్నారు. కార్మికులకు నాణ్యమైన డ్రిల్ రాడ్లు, బిట్లు అదేవిధంగా చేతి గ్లౌజులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేకే 5 కార్మికులు క్రమశిక్షణతో కష్టపడి పని చేసి 106 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించారని, అధికారులు కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, పనిముట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. హెచ్ఎంఎస్ నాయకులు కార్మిక సమస్యలు పట్టించుకోవడం లేదని ఏఐటియుసిపై చేసిన వ్యాఖ్యలు అర్థరహితమన్నారు. ప్రభుత్వాలకు అమ్ముడుపోయిన వారికి కార్మిక సమస్యలు పట్టింపు లేదని ఎద్దేవా చేశారు. గుర్తింపు సంఘం గెలిచిన అనంతరం 9 నెలల తర్వాత గుర్తింపు పత్రం ఇచ్చారని, గుర్తింపు పత్రం తీసుకున్న నాలుగు నెలల్లోనే రెండు దఫాలుగా డైరెక్టర్ లతో సీఎండీతో చర్చలు జరిపి, డిస్మిస్ కార్మికులకు అవకాశం ఇచ్చిన విధంగా ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా ట్రేడ్ మెన్స్ లకు సూటబుల్ జాబ్ ఇప్పించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. అదే విధంగా కోలిండియా మాదిరిగా పెర్క్సపై ఐటి యాజమాన్య భరించేలా చేసిన ఘనత ఏఐటీయూసీకి దక్కుతుందని తెలిపారు. కార్మికులకు సొంత



ఇంటి పథకం కోసం ఒప్పందం చేసుకున్న ఘనత ఏఐటీయూసీ దక్కుతుందన్నారు. పదోన్నతులు, ఇంక్రిమెంట్లు ఇప్పించడం లాంటి పనులు హెచ్ఎంఎస్ కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అనంతరం గని యాజమాన్యంతో సమావేశమై కార్మిక సమస్యలను చర్చించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేష్, వర్క్ ఇన్స్పెక్టర్ విక్రమ్ సింగ్, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ కుమార్, పిట్ కమిటీ సభ్యులు ప్రేమ్ లాల్, సంతు, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# వరిధాన్యం కొనుగోలుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు

**మంచిర్యాల, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 321 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. గ్రేడ్ ఎ రకం ధాన్యానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న బియ్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ధాన్యం కొనుగోలు సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈసారి 3 లక్షల 41 వేల 795 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, స్థానిక అవసరాలు, విత్తనాలు, రైసిమిల్లర్ల కొనుగోలు పోను పౌర సరఫరాల సంస్థ ద్వారా 3 లక్షల 31 వేల 395 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఐ.కె.పి. సంఘాల ద్వారా 194, మెప్మా ద్వారా 6 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 121 కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలులో 82 లక్షల 98 వేల 375 గోనె సంచులు అవసరం కాగా ప్రస్తుతం అవసరం మేరకు అందుబాటులో ఉన్నాయని, మిగిలినవి త్వరలో సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలో ప్యాడీ క్లీనర్లు, తూకం యంత్రాలు, హస్క్ రిమూవర్లు ఇతర పరికరాలు అందుబాటులో ఉంటాయని, రైతులు నిబంధల మేరకు తప్ప, తాలు, మట్టిగడ్డలు లేని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని తెలిపారు. కొనుగోలు చేసి రైతుల వివరాలు ట్యాబ్లలో నమోదు చేసి 48 గంటలలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండలాలలో మండల ప్రత్యేక అధికారులు, తహశిల్దార్లు, జిల్లా స్థాయిలో అధికారులకు విధులు కేటాయించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు కలిగిన అర్హులైన లబ్దిదారులకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో చౌకధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 2 లక్షల 19 వేల 106 రేషన్ కార్డులు ఉన్నాయని, 4 వేల 143 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపిణీ కొరకు కేటాయించగా ఇప్పటి వరకు 82.05 శాతంతో 3 వేల 400 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్నబియ్యం ప్రక్క దారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సన్నబియ్యంను విక్రయించడం, కొనుగోలు చేయడం చేయరాదని, రేషన్కార్డులు వారికి వచ్చిన సన్నబియ్యంను విక్రయించినట్లయితే సంబంధిత రేషన్ కార్డు రద్దు చేయడమే కాకుండా తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వుల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ డీలర్లు తమ పరిధిలోని అర్హులైన రేషన్కార్డులకు సన్నబియ్యం పంపిణీ చేయకుండా అక్రమాలకు పాల్పడితే వారి లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలపై సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలు విక్రయించిన, వినియోగించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నకిలీ విత్తనాల రవాణాను నియంత్రించేందుకు సరిహద్దులలోని చెకోపోస్టుల వద్ద విస్తృత తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



# రాజ్యాంగ రక్షణకు అందరూ పాటుపడాలి

**ఇచ్చోడ, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలంగాణ స్టేట్ ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కొమరం కోటేష్ అన్నారు. గురువారం ఇచ్చోడ మండలంలోని బాదిగూడ, గ్రామంలో కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి దాబా(కె), బొజ్జ గూడా, హీరాపూరు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి బాపూజీ చిత్రపటానికి, అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. రాజ్యాంగాన్ని రక్షించుకుందామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కరపత్రాలను పంపిణీ చేసి రాజ్యాంగ పీఠిక ప్రదర్శన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా అభివర్ణించారు. రాజ్యాంగాన్ని విలువలను కాపాడాలని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తిని, మహాత్మాగాంధీ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్తూ భవిష్యత్ తరాలకు మార్గదర్శనం చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ యాత్రను విజయవంతం చేద్దామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీనవర్గాల సంక్షేమం అభివృద్ధి కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి, బోథ్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా, బోథ్ నియోజవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరు లక్ష్మణ్, ఇచ్చోడ మార్కెట్ వైస్ చైర్మన్ చవాన్ శేషారావు, మండల ఎస్సీ సెల్ చైర్మన్ పట్ల గోవర్ధన్, మాజీ ఉపసర్పంచ్ షేక్ మహబూబ్, సీనియర్ కాంగ్రెస్ లీడర్ షేక్ షాదుల్లా మునేశ్వర్ కోటేష్, మార్కెట్ డైరెక్టర్ రాథోడ్ దుదిరాం, ప్రవీణ్ పటేల్, హుస్సేన్ ఖాన్, తుమ్మల వెంకట్ రెడ్డి, గోపుల శివకుమార్, షఫీ అహ్మద్ ఈశ్వర్ మేస్రం రెడ్డి, షేక్ మజీద్ ఖాన్, గంగా ప్రసాద్ మార్కెట్ డైరెక్టర్ కృష్ణ మాధవ్ గులాబ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# తులం బంగారం కోసం నవ దంపతుల వినూత్న నిరసన




## పెళ్లి పందిరిలోనే ప్లకార్డులను పట్టుకొన్న నవ దంపతులు

**ఇచ్చోడ, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం నవ వధువు కు అందించే తులం బంగారం ఏదంటూ ఏకంగా ఓ పెళ్లి పందిరిలోనే నవ దంపతులు నిరసన వ్యక్తం చేసిన వినూత్న ఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటిల్లో ఒకటైన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం కింద లక్ష రూపాయల తోపాటు తులం బంగారం ప్రకటిం చిన సంగతి తెలిసిందే. ఐతే ఇచ్చోడ మండలంలోని ముఖరా (కే) గ్రామంలో గురువారం జరిగిన ఓ పెళ్లిలో నవ దంపతులు కాంబ్లె ఆమోల్-గీతాంజలి రేవంత్ రెడ్డి తులం బంగారం ఎక్కడ అంటూ ప్లకార్డులను పట్టుకుని నిరసన తెలిపడంతో పెళ్లికి వచ్చిన వారు విస్తుపోయారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పుట్టిన ప్రతి ఆడబిడ్డకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు. కానీ అధికారంలో వచ్చి 15 నెలలు అవుతున్న తులం బంగారం ఇస్తలేరు, తులం బంగారం హామీ బోగస్ అయ్యింది అని, ఆడపిల్లకు ఇప్పటికైనా తులం బంగారం ఇవ్వాలని నూతన వదువరులు డిమాండ్ చేశారు. తులం బంగారం దేవుడేరుగు ఉన్న కల్యాణ లక్ష్మి ఇస్తలేరని, సీఎం రేవంత్ రెడ్డి పెళ్లయిన ఆడబిడ్డకు మోసం చేస్తున్నాడని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు బోగస్ అయ్యాయని, కేసీఆర్ ఆడబిడ్డకు మేనమామ లాగ ఆదుకొని లక్ష రూపాయలు కల్యాణ లక్ష్మి సమయానికి ఇస్తుండే అని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇస్తలేదన్నారు. ఇప్పటికైనా పెండ్లున ప్రతి ఆడబిడ్డకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి, మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పద్మశాలి సేవా సంఘం ఎన్నికలు నిర్వహించాలి

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ పద్మశాలి సేవా సంఘం ఎన్నికలు నిర్వహించాలని మాజీ అధ్యక్షులు కుడిక్యాల రాజమౌళి సామల రాజయ్య లు అన్నారు. గురువారం రోజున కాగజ్ నగర్ పట్టణంలోని పద్మశాలి భవన్ లో పద్మశాలి కులస్తులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుంచి పద్మశాలి సేవా సంఘం కు సీక్రెట్ బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఎన్నికల నిర్వహించాలని మళ్లీ యూనాని మాస్ పద్ధతిలో నిర్వహించకూడదని వారు అన్నారు. ఓటర్ లిస్టులో ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే సరి చేసుకుందామని పేర్కొన్నారు. కానీ గతంలో జరిగినట్టు యునానిమాస్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించడం సరైంది కాదని కుల బంధావులకు పద్మశాలి సేవా సంఘం సభ్యత్వం కల్పించి ఓటు హక్కు కల్పించమ్మన్నారు. ఎన్నికల్లో పోటీ చేసి ప్రజలు ఇచ్చే తీర్పును గౌరవించి పద్మశాలి సేవా సంఘానికి




నిస్వార్థంగా సేవ చేయాలని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బంధువులు శ్రీనివాస్ కేదారి కోటేశ్వరరావు, సాంబయ్య,రాజు ,బాపు, సత్యనారాయణ, రమేష్, అశోక్ , మహిళా నాయకురాలు విద్యావతి, పద్మశాలి కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

**ఇచ్చోడ, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

తాము సంపాదించిన డబ్బును పొదుపుగా వాడుతూ వ్యర్థ ఖర్చులు తగ్గించుకోవడం వలన ఆర్థికంగా కుటుంబం బాగుంటుందని ఇచ్చోడ ఆర్థిక అక్షరాస్యత సంస్థ కౌన్సిలర్ సంతోష్ తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో జిల్లాలోని అన్ని మండలాలలో సి ఎఫ్ ఎల్ సెంటర్ల ద్వారా బ్యాంకు, ఆర్థిక అక్షరసతపై అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు. గురువారం అడేగామ, ఇచ్చోడ గ్రామస్తులకు ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది అరవింద్, ప్రసాద్ ,ఫీల్డ్ అసిస్టెంట్ హరి రామ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# పోషకాహారం అందించేందుకే పోషణ్ అభియాన్

## ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా



**నార్నూర్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారు లకు, గర్భిణులకు, 12 ఏళ్లలోపు యువతులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అం దించాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. వేయి రోజుల పోషణ్ అభియాన్, పోషణ పక్షం 2025లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం నా ర్నూరు మండలంలోని నడంగూడ గ్రామం మినీ అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ పక్షంలో రక్తహీనత, హ్యాండ్ వాష్ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అంతకుముందుగా పోషణ పక్షం కార్యక్రమంను జ్యోతి ప్ర జ్వలన చేసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సంపూర్ణ పోషకాహారం అందించే దిశగా పోషణ పక్షం 2025 పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని ఈ నెల 8 నుంచి 22 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడిలో చిన్నారులు భోజనం చేసే సమ యంలో చేతులు ఎలా శు భ్రం చేసుకోవాలో ఆయన అవగా హన కల్పించారు. అలాగే రక్తహీనతతో బాధపడకుండా సరైన ఆహారం తీసుకోవాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే బాలమృతం, పౌష్టికా హారం, మధ్యాహ్నం భోజనంతో పాటు కోడిగుడ్డు,ఐరన్ ఫోలిక్ మాత్రలను తప్పనిసరిగా గర్భిణీలు,బాలింతలు, విద్యా ర్థులు తీసుకోవాలని, రక్తహీ నత నుండి బయటపడాలని అన్నారు. సాధారణ డెలివరీలు అయ్యేలాగా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరగాలని సూచించారు. పోషణ్ సాంకేతికత సంప్రదాయాల సమ్మేళనంతో పిల్లలు, మహిళలకు ఆరోగ్యకరమైన, పోషకా హారాన్ని అందించే లక్ష్యంతో పోషణ లోపం ఏ గ్రామంలో కనిపిం చకుండా చేసి, సరైన పోషణతో ఆరోగ్య తెలంగా ణగా తీర్చి దిద్దేలా సమిష్టిగా కృషిచేయాలన్నారు. అంగన్ వాడి, సూపర్ వైజర్లు ప్రతి ఇంటింటికి తిరిగి సామ్-మామ్ పిల్లలను గుర్తించి వారికి మెరుగైన చికిత్స అందేలా చూడడంతో పాటు తల్లిపాల,న్యూట్రిషన్ ఫుడ్ పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిడబ్ల్యుఓ మిల్కా, తహసిల్దార్,ఎంపిడిఓ,ఎంపీవో, అంగన్వాడి టీచర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పొలిటికల్ సైన్స్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

**బెల్లంపల్లి, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పొలిటికల్ సైన్స్ విద్యార్థులు కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలు సమ్మక్క ఆధ్వర్యంలో గురువారం బెల్లంపల్లి తహసిల్దార్ ఆఫీసులో ఫీల్డ్ ట్రిప్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు తహసిల్దార్, పౌరుల హక్కులు, విధులు, చట్టాలు గురించి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణ లోని వివిధ అంశాలపై సందేహాలను తహసిల్దార్ జ్యో త్స్నను అడిగి అవగాహన పొందారు. ఈ ఫీల్డ్ ట్రిప్ వల్ల తమ జ్ఞానాన్ని ఆచరణలో ఎక్కువ అవగాహన చేసుకోవడం జరిగిందని విద్యార్థులు తెలిపారు. అవ గాహన పెంపు కోసం ఫీల్డ్ ట్రిప్ కు వచ్చిన విద్యా ర్థులకు తహసిల్దార్ జ్యోత్స్న తగిన అవగాహన కల్పిం చారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు నివృత్తిగా తగిన సమాచారాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల పొలిటికల్ సైన్స్ అల్లం తిరుపతి విద్యార్థులు, డిప్యూటీ తహసిల్దార్ కల్పన, రెవెన్యూ నాయబ్ తహసిల్దార్ అధికారులు ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.




# సాధారణ ప్రసవాలు పెరగాలి



**దండేపల్లి, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

సాధారణ ప్రసవాలపై ప్రజలకు అవగాహన కల్పించి, శస్త్రచికిత్సలు తగ్గించాలని జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్ సూచించారు. మండలంలోని తాళ్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు వైద్యసేవలపై ఆరా తీశారు. అనంతరం వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి అప్పాల ప్రసాద్, పీహెచ్సీ డాక్టర్ క్రాంతికుమార్ జిల్లా మాస్మీడియా అధికారి వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సౌకర్యాల కల్పనకు కల్పనకు భూమిపూజ

**ముథోల్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

బైంసాలోని డబుల్ బెడ్ రూమ్ల వద్ద కోటి 70 లక్షల రూపాయలు నిధులతో నిర్మించనున్న సౌకర్యాల పనులకు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ గురువారం భూమి పూజ చేశారు. 80 లక్షల రూపాయల నిధులను తాగునీటి సమస్య పరిష్కారానికి వెచ్చించనున్నట్లు చెప్పారు. మరో 90 లక్షల రూపాయల నిధులను డ్రైనేజీ వ్యవస్థ కు కేటాయించడం జరిగింద న్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగినప్పటికీ, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో సంవత్సరాల తరబడి లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించలేదన్నారు. నిధులు మంజూరు చేసి నందు కు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇ.ఇ. అశోక్ కుమార్, డి. ఇ.సునీల్, ఏ ఈ. విశాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ బి. గంగాధర్ భైంసా పట్టణ బిజెపి అధ్యక్షులు మల్లేష్, నాయకులు వద్నప్ తదితరులు పాల్గొన్నారు.



# వర్షార్పణం

- గాలివాన బీభత్సం ■ పలుచోట్ల వండగండ్ల వాన..
- తడిసిన ధాన్యం రాశులు ■ దెబ్బతిన్న వరి, మొక్కజొన్న
- నేలరాలిన మామిడి ■ నెలకొరిగిన చెట్లు, స్తంభాలు
- విద్యుత్తుకు అంతరాయం ■ అంధకారంలో గ్రామాలు
- మరో రెండు రోజులు వర్షాలు!
- అన్నదాతలను వెంటాడుతున్న అకాల వర్షాలు

**ముథోల్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అకాల వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. గతవారం రోజులుగా వానలు కురుస్తుండడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. గురువారం సాయంత్రం ముథోల్ నియోజకవర్గంలోని పలుచోట్ల కురిసిన వర్షానికి చెట్లు, స్తంభాలు నేలకొరిగాయి. వరిపంట దెబ్బతింది. విక్రయాల కోసం ఉంచిన వరి ధాన్యం పలుచోట్ల వర్షానికి కొట్టుకుపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. కుంటాల మండలంలో కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న తడిసిముద్దయింది.. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో చాలా గ్రామాలు అంధకారంలో మగ్గుతున్నాయి. మొత్తంమీద అకాల వర్షాలు రైతులకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి.గురువారం గాలివాన బీభత్సం సృష్టించింది. పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారు. ఆరబెట్టిన ధాన్యం, ఇతర పంటలు తడిసిపోయాయి. మంగళవారం కూడా గాలివానతో పంటలకు నష్టం వాటిల్లింది. పగబట్టినట్లు గురువారం మరోసారి విరుచుకుపడింది. ముథోల్ నియోజకవర్గరంలోని పలు గ్రామాల్లో గాలివాన బీభత్సంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది.. ఈదురుగాలుల ధాటికి చెట్లు కూలిపోయాయి. హోర్డింగులు విరిగిపడ్డాయి. మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు వ్యవసాయాధికారులు సూచిస్తు న్నారు. గురువారం మధ్యాహ్నం వరకు ఎండ మాడ్చే యగా... సాయంత్రం అయ్యేసరికి వాతావరణం మారిపో యింది. గాలివాన మొదలై.. రైతులకు కడగండ్లు మిగి ల్చింది. కల్లాల్లో ఉన్న ధాన్యం, జొన్న, మొక్కజొన్నతోపాటు వడగళ్ల వాన కురవడంతో ధాన్యం తడిసి ముద్దయ్యింది. ధాన్యం రాశులు తడిసిపోవడంతో నీటిని తొలగించేందుకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## ధాన్యం కొనుగోలులో

# అలసత్వాన్ని సహించం

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, ఎప్రిల్ 2 (ప్రభాత సమాచారం)**

యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికా రులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక ్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆమె యాసంగి వరి కొనుగోలు ప్రక్రియ నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేప ట్టాలని ఆదేశించారు. త్వరితగతిన కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొను గోలు కేంద్రాల నిర్వాహకులు సిబ్బందికి శిక్షణను ఇవ్వా లని, కొనుగోలు కేంద్రాలలో సరిపడినన్ని తూకపు యం త్రాలు, తేమ యంత్రాలు, గన్ని సంచులు అందుబా టులో ఉంచాలన్నారు. అకాల వర్షాలు కురిసే అవ కాశం ఉన్నందున ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పా లిన్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సరిపడినం తమంది హమాలీలు, లారీలను సమకూర్చుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, టెంట్, ధాన్యం మద్దతు ధర తెలిపే బోర్డులు, కంట్రోల్ రూమ్ నెంబర్, కొనుగోలు కేంద్రానికి సంబంధించిన ఏజెన్సీ ఫోన్ నంబర్ లను ప్రదర్శించాలన్నారు. ధాన్యం తూకం జరిగిన 24 గంటల లోపు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు సంబంధించి అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించా లన్నారు. ప్యాడి క్లీనింగ్ యంత్రాల ద్వారా రైతులు తమ వరి ధాన్యాన్ని శుభ్రపరిచి తూకం వేసే విధంగా అధి కారులు చర్యలు చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన నాటి నుంచి రోజువారీగా ధాన్యం కొలుగోలుకు సంబంధించిన వివరాల నివేదికలను అందజేయాలన్నారు. రైస్ మిల్లర్లు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుధాకర్, ఇన్ చార్జి డీఆర్డిఓ శ్రీనివాస్, ఇన్ చార్జి ఏడి మార్కెటింగ్ గజానంద్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, డీసీఓ కార్యాలయ అధికారి రాజమల్లు, రైస్ మిల్లర్లు, లారీ ట్రాన్స్ పోర్ట్ ప్రతినిదులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యూడిఐడి కార్డుల మంజూరుకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు

## (యుడిఐడి) ఎంపిక శిబిరాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి - అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల కోసం (యుడిఐడి) ఎంపిక శిబిరాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల కోసం అర్హుల ఎంపిక శిబిరాన్ని అదనపు కలెక్టర్ సందర్శించి వైద్యాధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో యూడిఐడి కార్డుల మంజూరుకు రెండు రోజుల పాటు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేడు దృష్టిలోపం ఉన్న దివ్యాంగులకు శిబిరం నిర్వహించామని, శుక్రవారం ఆర్థోపెడిక్ విభాగపు దివ్యాంగులకు శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రేపటి శిబిరానికి స్లాట్‌లు ఎంపిక చేసుకున్న వారంతా తప్పకుండా హాజరు కావాలన్నారు. ఈ రోజు శిబిరానికి 20 మంది దివ్యాంగులకు స్లాట్ బుక్ చేసుకోగా, వారిలో 12 మంది మాత్రమే శిబిరానికి హాజరైనట్లు తెలిపారు. హాజరు కానీ 8 మంది దివ్యాంగులు మళ్లీ శిబిరాన్ని ఏర్పాటు చేసినప్పుడు ముందుగా స్లాట్‌లను ఎంపిక చేసుకొని రావాలని సూచించారు. దివ్యాంగులకు వారి సహాయకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శిబిరంలో అన్ని వసతులను కల్పించాలన్నారు. తాగు నీటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. వైద్యులంతా దివ్యాంగుల వైకల్య ధ్రువీకరణ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డా. గోపాల్ సింగ్, అధికారులు సృజన్ రెడ్డి, వైద్యులు, దివ్యాంగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### గ్రూప్-1 ఉద్యోగం సాధించిన
## క్రాంతికి ఘన సన్మానం

**మందమర్రి, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
పట్టణానికి చెందిన సుజాత-రమేష్ దంపతుల కుమారుడు దుర్గం క్రాంతి 552.5 ర్యాంకు సాధించి గ్రూప్-1 ఉద్యోగం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఫ్రెండ్స్ సేవింగ్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. సింగరేణిలో ఓవర్ మెన్ ఉద్యోగం సాధించి ఉద్యోగం చేస్తూనే బీటెక్ పూర్తి చేసి గ్రూప్-1 సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచాడన్నారు. తల్లిదండ్రులు కష్టపడి చదివించినందుకు ఉన్నత స్థాయి ఉద్యోగంతో వారికి మంచి బహుమతి అందించాడని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సేవింగ్ సొసైటీ సభ్యులు శనిగారపు కుమార్, దుర్గం స్వామి, కాదాసి రవీందర్, కోల రాజేష్, దుర్గం రవి, గొర్ల శ్రీనివాస్, పూసాల సంపత్‌లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి



**ఖానాపూర్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలో 14వ తేదీన నిర్వహించనున్న అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని దళిత సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం ఉత్సవాల కరపత్రం విడుదల చేశారు. పట్టణంలోని విశ్రాంతి భవనం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ ఉంటుందని, దీనిలో అంబేద్కర్ సామాజిక సేవ చిత్రాలను ప్రదర్శించడం జరుగుతుందని, అనంతరం జెండా ఆవిష్కరణ ,బహిరంగ సభ, ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా మండల నాయకులు మేస సతీష్, నేత శ్యామ్, కావలి సంతోష్,దాసరి రాజన్న, తాళ్లపల్లి రాజ గంగన్న, గొర్రె గంగాధర్, దేవతి రాజేశ్వర్, ప్రణీత్, రాజేశ్వర్,గోవింద్, సుద్దాల మహిపాల్, పండుగ పెద్దలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ రాథోడ్ గణేష్ నాయక్ కుటుంబానికి పోలీస్ శాఖ చేయూత అందించింది. ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గణేష్ కుటుంబ సభ్యులకు 30,000 రూపాయలు పోలీస్ శాఖ తరపున జైనూర్ సిఐ రమేష్, జిల్లా పోలీస్ సంఘం ప్రెసిడెంట్ విజయ శంకర్ రెడ్డి అందించారు.



### ఒంటరి మహిళలు, విద్యార్థులను
## వేధిస్తే కఠిన చర్యలు తప్పవు



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ బస్ స్టాండ్ వద్ద షీటీమ్ పోలీసులు గురువారం డెకాయ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు, జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో మహిళల భద్రత కోసం డెకాయ్ ఆపరేషన్ నిర్వహించామని షీటీమ్ ఎస్సై వెంకటేశ్వర్లు, ఎస్సై శిరీష తెలిపారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో మఫ్టీలో తిరుగుతూ పర్యవేక్షించారు. బస్టాండ్ వద్ద పాఠశాల విద్యార్థినులను ఇబ్బంది కలిగించిన ఆకతాయిలను గుర్తించి, వారిని అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎవరైనా మహిళలు, విద్యార్థినిలు ఆకతాయిల వేధింపులకు గురైతే డయల్ 100కు గానీ షీటీ మ్ నంబర్ 8712 670564కు గానీ ఫోన్ చేసి లేదా వాట్సాప్ మెస్సేజ్ ద్వారా సమాచారం ఇవ్వాలని వివరించారు.ఎస్సైలతో పాటు షి టీమ్ సిబ్బంది స్వప్న, శ్రీలతలు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల బస్తీ బాట

**బెల్లంపల్లి, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కళ్యాణి అధ్యక్షతన బూత్ అధ్యక్షులు శ్రీనివాస్, అరవింద్‌ల ఆధ్వర్యంలో నాయకులు బస్తీ బాటపట్టారు. పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా దేవాలయ ప్రాంగణాన్ని శుభ్రం చేసి, హనుమాన్ స్వాములకు పండ్లు అందజేశారు. కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రావణ్, పట్టణ ఉపాధ్యక్షులు స్రవంతి, పట్టణ కార్యదర్శి సల్లం సుమలత,అరుణ్,తోటపల్లి,ఓం సాయి, గౌస్ షేక్ బాబా తదితరులు పాల్గొన్నారు.





### అల్లి రాజేందర్ జాతీయ నాయకుడిగా
## ఎదగడం హర్షణీయం

**మంచిర్యాల, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్(ఏఐసిడబ్ల్యూఎఫ్) జాతీయ కార్యదర్శి(ఆఫీస్ బేరర్) గా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ కార్యదర్శిగా కొనసాగుతున్న అల్లి రాజేందర్ ఎంపిక కావడం హర్షణీయమని యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు వెంకటస్వామి అన్నారు. గురువారం ఏరియాలోని సింగరేణి సివిల్ విభాగం కార్యాలయంలో సివిల్ విభాగం సిఐటియు, ఐఎన్టియుసి యూనియన్ నాయకులు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా అల్లి రాజేందర్‌కు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, మిఠాయిలు పంచి, శుభాకాంక్షలు తెలుపుతూ, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు వెంకట స్వామి మాట్లాడుతూ... ఏఐసిడబ్ల్యూఎఫ్ 11వ మహాసభలు జార్కండ్ రాష్ట్రం రాంచీలో నిర్వహించగా, సింగరేణి నుండి తుమ్మల రాజారెడ్డి జాతీయ ఉపాధ్యక్షుడిగా, జాతీయ కార్యదర్శిగా మంద నరసింహారావుతో పాటు అల్లి రాజేందర్ జాతీయ కార్యదర్శిగా ఎన్నికయ్యారనీ అన్నారు. యూనియన్ సివిల్ విభాగం పిట్ కార్యదర్శి రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. అల్లి రాజేందర్ సమస్యలపై తనకున్న అవగాహన మేరకు అందరిని చైతన్య చేయడంలో ఎప్పుడు ముందుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సివిల్ విభాగం పిట్ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, సివిల్ విభాగం యూనియన్ గౌరవ అధ్యక్షుడు సత్తయ్య, అధ్యక్షులు మహేందర్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి కుమారస్వామి, ఆర్గనైజర్ రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్, శంకర్, ఐఎన్టియుసి అసిస్టెంట్ పిట్ కార్యదర్శి నరసయ్య, కార్మికులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో ఆత్మహత్య

**బెల్లంపల్లి, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మండలంలోని పాత బెల్లంపల్లి గ్రామానికి చెందిన నలిమెల బుచ్చయ్య(57) అనే వ్యక్తి అప్పుల బాధలు భరించలేక గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తాళ్లగురజాల ఎస్సై రమేష్ తెలిపారు. మృతుడు మంచిర్యాలలో వెల్డింగ్ షాప్ పెట్టిన నష్టపోయాడని, కూతురు పెళ్లితో కొంత అప్పులయ్యాడని ఎస్సై రమేష్ తెలిపారు. మృతుని కుమారుడు వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

# బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలి



**కాగజ్‌నగర్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్-వాంకిడి మండలాల మధ్యగల మెట్‌పల్లి వాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రారంభించాలని సీపీఎం నాయకులు ఆనంద్ డిమాండ్ చేశారు. గురువారం మెట్‌పల్లి వాగును ఆయన సందర్శించారు. బ్రిడ్జి లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం సుమారు రు.10 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్, అధికారులు బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రారంభించకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించబోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అధికారులను హెచ్చరించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తే కాగజ్ నగర్, వాంకిడి తదితర మండలాల్లోని గ్రామాల ప్రజలకు సౌకర్యం గా ఉంటుందని పేర్కొన్నారు. ఈ నిర్మాణం పూర్తయితే ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా దూరం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జాడి మల్లన్న దుర్గం రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# పూలే దేశానికి దిక్సూచి

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే..

ఈ దేశంలో మహాత్ముడు అని అనగానే గాంధీ గుర్తుకు వస్తాడు. కానీ అంతకంటే ముందు మహాత్ముడు ఉన్నారు. ఆయన ఎవరో కాదు మహాత్మా జ్యోతిబా పూలే. భారత దేశానికి వెలుగులు పంచిన వారు. మహోన్నత మానవుడు. సమున్నత భారతీయపు నేల మీద నడిచిన గొప్ప వ్యక్తి. అంతకు మించిన సంఘ సంస్కర్త. జ్యోతిబా పూలే గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ దేశానికి 78 ఏళ్లయింది స్వేచ్ఛ లభించి. ఇప్పటికీ ఎప్పటికీ..ఎల్లప్పటికీ.. ఈ లోకంలో సూర్య చంద్రులు ఉన్నంత దాకా నిలిచే ఉంటారు పూలే. సమాజంలో మూఢనమ్మకాలు, అంధవిశ్వాసాలతో నలిగిపోతూ అణగారిన బడుగు బలహీన వర్గాలకు మహాత్మా జ్యోతిబా పూలే కొత్తదారి చూపారు. చేయి పట్టి నడిపించారు. విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అని చాటిచెప్పారు. భారతదేశంలో సామాజిక సంస్కరణ ఉద్యమానికి బీజం మొదటి మహోన్నతుడు మహాత్మా జ్యోతిబా పూలే అనే చెప్పాలి. ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే మన దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు. సంఘ సంస్కర్త, ఉద్యమకారుడు, సమాజ సేవకుడైన జ్యోతీబా పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని వ్యవసాయ కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించారు. పూలేను తన ఉద్యమ గురువుల్లో ఒకరిగా మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భావించారు.



### అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్న మహనీయుడు..

మహాత్మా జ్యోతిబా పూలే 19వ శతాబ్దపు భారతదేశంలో ప్రముఖ సామాజిక సంస్కర్త, ఆలోచనాపరుడు, కార్యకర్త. కుల ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా పోరాడటానికి, అణగారిన వర్గాల హక్కుల కోసం, ముఖ్యంగా మహిళలు, నిమ్న కులాల హక్కుల కోసం వాదించడానికి ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు. భారతదేశంలో మహిళా విద్య, సాధికారత కోసం జరిగిన ఉద్యమంలో పూలే ఒక మార్గదర్శక వ్యక్తి. సాంప్రదాయ నిబంధనలను ఉల్లంఘించి, ప్రస్తుత సామాజిక క్రమాన్ని సవాలు చేస్తూ, 1848లో పూణేలో మొదటి బాలికల పాఠశాలను స్థాపించారు. విద్య, సామాజిక సంస్కరణ, సమానత్వం ద్వారా అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి ఉద్దేశించిన సత్యశోధక్ సమాజ్ (సత్య అన్వేషకుల సంఘం)ను కూడా పూలే స్థాపించారు. నాటి సమాజంలో మూఢ ఆచారాలైన కన్యాశుల్కం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పూలే పోరాటాలు చేశాడు. భావ సారూప్యత కలవారందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి సమాజానికి ఒక కొత్త మార్గాన్ని చూపాడు. చిన్న వయస్సులో వితంతువులైన వారికి స్వయంగా వివాహాలు జరిపించాడు. 1864లో 'బాలహత్య ప్రధిబంధక్ గృహ' స్థాపించాడు. నాటి సమాజంలో వితంతువులు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులను గ్రహించి వారి కోసం ఆశ్రమాన్ని స్థాపించారు. వితంతు మహిళలలకు శిరోముండనం చేసే ఆనవాయితీకి స్వస్తిపలకాలన్నారు. శిశుహత్యలు, బాల్య వివాహాల నివారణకోసం ప్రత్యేక చొరవ తీసుకొని అండగా నిలిచారు.

### సత్యశోధక సమాజం..

భారత స్వాతంత్ర్య ఉద్యమం అంచున ఉన్నప్పుడు, అనేక మంది సంస్కర్తలు సామాజిక అస్పష్టతను తొలగించడం ద్వారా సమాజాన్ని జ్ఞానోదయం చేయడానికి ప్రయత్నించారు. జ్యోతిబా పూలే అటువంటి వ్యక్తిత్వం కలిగి ఉన్నారు. వారు హక్కులు, న్యాయంతో వారికి సాధికారత కల్పించడం ద్వారా నిరుపేదవర్గాలను నిలబెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆయనరాసిన సత్యశోధక్ సమాజం 19వ శతాబ్దంలో సమాజంలో గణనీయమైన మార్పును తీసుకువచ్చింది. 1873 సెప్టెంబర్ 24న సత్య శోధక సమాజాన్ని పూలే స్థాపించాడు. దేశంలోనే ఇది మొట్టమొదటి సంస్కరణోద్యమం. శూద్రులు అతి శూద్రులపై నాటి సమాజంలోని కొన్ని వర్గాలు ప్రదర్శించే క్రూర వైఖరిని పూలే తులనాత్మకంగా పరిశీలించాడు. సహపంక్తి భోజనానికి సంసిద్ధత ప్రకటించాడు. ఆయన ప్రతి ఒక్కరికీ సమాన స్వేచ్ఛ హక్కును తీర్మానించాడు. కార్మికులు, రైతులు, మహిళల హక్కుల కోసం అలుపెరుగని పోరు చేశారు. దేశమనే దేహానికి శూద్రులు ప్రాణం, రక్తనాళాలలాంటి వాళ్లు అని పేర్కొన్న మహాత్మా పూలే చివరి శ్వాస వరకు సమాజాన్ని సంస్కరించారు. పూలే తన రచనల ద్వారా కూడా సమాజాన్ని మేల్కొల్పారు. మరీ ముఖ్యంగా పత్రికల ద్వారా ప్రచారం చేసి వారిలో ప్రశ్నించే తత్వాన్ని పెంచారు. జ్యోతిరావు పూలే రచనలు ఆ కాలం నాటి వైవాహిక పద్ధతులను సవాలు చేశాయి.

### మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే..

పూలే అత్యంత ముఖ్యంగా విద్య కోసం ఆయన నిరంతరం పరితపించేవారు. అజ్ఞానం, దోపిడీ సంకెళ్ల నుంచి అణగారిన ప్రజలను విముక్తి చేయడానికి విద్య కీలకమని ఆయన దృఢంగా విశ్వసించారు. భారతదేశంలో సార్వత్రిక విద్య, బాలికల విద్య కోసం అటువంటి ఆలోచనలు రాడికల్‌గా పరిగణించబడే సమయంలో పూలే, తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించారు.

### జ్యోతిబా పూలే రచనలు..

మహాత్మా పూలే మరాఠీకి చెందిన రచయిత, ఆలోచనాపరుడు, సంఘ సంస్కర్త. ఆయన స్థాపించిన సంస్థ పేరు సత్యశోధక్ సమాజ్.
మహాత్మా పూలే రాసిన 'సర్వజనిక సత్యధర్మ' అనే గ్రంథం సత్యాన్వేషణ సమాజానికి ప్రామాణిక గ్రంథంగా పరిగణించబడుతుంది.
సమాజ స్వరంగా, 'దీనబంధు' వారానికొకసారి ప్రచురించబడింది.
మహాత్మా పూలే రాసిన 'అన్‌టచబుల్స్' అనే అముద్రిత పుస్తకం దళితుల గురించి.
1869లో బ్రాహ్మణ పూజారుల దోపిడీని పూలే 'బ్రాహ్మణాచే కసబ్'లో వెల్లడించాడు.
1873లో 'గులాంగిరి'లో ఆయన నిమ్న కుల బానిసత్వం చారిత్రక అవలోకనాన్ని అందించారు.
'గులామగిరి'ని అమెరికాలోని ఆఫ్రికన్‌అమెరికన్లకు అంకితం చేశారు.
జోతిరావు తన మరణానికి ముందు సర్వజనిక్ సత్యధర్మాన్ని రాశాడు. కానీ అది అతని మరణం తర్వాతే ప్రచురించబడింది.

### నేడు జ్యోతిబాపూలే జయంతి



### జ్యోతిబా పూలే కు మహాత్మా బిరుదు..

1888లో బొంబాయి ప్రజలు ఆయనను సత్కరించి, 'మహాత్మా' అనే బిరుదును ప్రదానం చేశారు. రైతులు, బహుజన వర్గాల సవాళ్లను ముందు ఉంచి, ఆయన ప్రగతి శీల ఆలోచనలను అభివృద్ధి చేసి, మహారాష్ట్రలో మహిళా విద్యకు పునాది వేశారు. 1888 మే 11న ముంబాయిలోని కోలివాడలో జరిగిన ఒక కార్యక్రమంలో ముంబాయి ప్రజల తరఫున రావు బహదూర్ వాడేకర్ 'మహాత్మా' అనే బిరుదును పూలేకు ప్రదానం చేశారు. తరతరాలుగా అణిచివేతకు గురవుతున్న బడుగు బలహీన వర్గాలకు ఆత్మస్థైర్యాన్ని కల్పించడం లక్ష్యంగా వారి సాధికారత కోసం తపించిన మహాత్మా పూలే 1890 నవంబర్ 28న తుది శ్వాస విడిచారు. 199వ జయంతి సందర్భంగా మహనీయునికి ఘన నివాళి.

---

# ప్లాస్టిక్ నిషేధంపై ఉక్కుపాదమేది..?



- ప్లాస్టిక్ కట్టడి ఎలా...?
- విచ్చల విడిగా కవర్లు, వస్తువులు వినియోగం
- నియంత్రించడంలో మున్సిపాలిటీల నిర్లక్ష్యం
- వ్యాపారులకు అవగాహన కల్పించే యోచన
- మారకుంటే నేరుగా చర్యలకు శ్రీకారం
- గతంలో తనిఖీ అధికారులపై దాడుల సంఘటనలు

(ప్రభాత సమాచారం, మంచిర్యాల ప్రతినిధి)

మంచిర్యాల నగరంతోపాటు జిల్లాలోని లక్షెట్టిపేట, క్యాతన్‌పల్లి, మందమర్రి, చెన్నూరు, బెల్లంపల్లి మున్సిపాలిటీల్లో పెద్ద ఎత్తున ప్లాస్టిక్ వినియోగం జరుగుతోంది. ప్లాస్టిక్ కవర్లు, వస్తువులను వ్యాపారులు విచ్చ లవిడిగా విక్రయిస్తుండగా, వినియోగదారులు సైతం వాటిని విరివిగా వాడుతున్నారు. మంచిర్యాల నగర పాలక సంస్థ పరిధిలో ప్రతీ రోజు చెత్త సేకరణలో సగానికంటే ఎక్కువ ప్లాస్టిక్ వస్తువులే లభిస్తున్నాయి. ప్లాస్టిక్ వాడకం ద్వారా అనేక ఆరోగ్యపరమైన సమస్యలు వస్తున్నాయని ప్రజలకు తెలినప్పటికీ అనివా ర్యంగా ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్‌తో తయారు చేసిన వస్తువులను వాడుతున్నారు. తద్వారా ప్రజలు క్యాన్సర్‌తో పాటు పలు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడాల్సి వస్తోంది.

**నిబంధనలకు విరుద్ధంగా...**

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంచిర్యాల, నస్పూర్, శ్రీరాంపూర్‌లలో పదుల సంఖ్యలో హోల్ సేల్ ప్లాస్టిక్ విక్రయషాపులు ఉన్నాయి. వాటి నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 120 మైక్రాన్ల మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను మాత్రమే విక్రయించాలి. కానీ కొందరు వ్యాపారులు 120 మైక్రాన్ల మందం ఉన్నట్లు నకిలీ ముద్రను వేసి మరీ కవర్లు యథేచ్ఛగా విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మరి కొందరు బల్దియా సిబ్బంది, రాజకీయ నేతల అండదండలతో ప్లాస్టిక్ విక్రయాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇలా ప్రతీ రోజు మంచిర్యాల నగరం నుంచి దాదాపు వంద టన్నుల ప్లాస్టిక్ విక్రయాలు జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు విమర్శలు వస్తున్నాయి.

**పట్టించుకోని అధికారులు....**

మంచిర్యాల నగరంలోని మార్కెట్ రోడ్, స్టేషన్ రోడ్, శ్రీనివాస టాకీస్ రోడ్డులో ఉన్న హెూల్‌సేల్ షా పులలో పెద్దమొత్తంలో ప్లాస్టిక్ విక్రయాలు జరుగుతున్నాయి. ఇక్కడి నుంచి గ్రామీణ ప్రాంతాలతో పాటు బార్లు, రెస్టారెంట్లు, మటన్ షాపులు, చికెన్ షాపులు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, కూరగాయల విక్రయ వ్యాపారులకు, కిరాణ షాపులకు సప్లయి అవుతున్నాయి. అడ్డగోలుగా ప్లాస్టిక్ దందా జరుగుతున్నా ఏ అధికారి కన్నెత్తి చూడక పోవడంపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొంతమంది బల్దియా సిబ్బంది ఆయా హెూల్‌సేల్ దుకాణాల్లో మామూళ్లు వసూలు చేస్తున్నారన్న అభియోగాలు సైతం ఉన్నాయి. సింగిల్ యూజ్ బ్యాగులు వాడాలని సిబ్బంది అవగాహన కల్పించకపోవడంతో ప్లాస్టిక్ వాడకం విచ్చలవిడిగా మారింది. గతంలో జిల్లా వ్యాప్తంగా ప్లాస్టిక్ నిశేధం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టేవారు. దుకాణాలలో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తూ, భారీగా ఫైన్‌లు వేయడం ద్వారా ప్లాస్టిక్ వాడకంపై ఉక్కుపాదం మోపేవారు. దీంతో అపట్లో కొంత మేరకు నియంత్రణ జరిగింది. అయితే అప్పటి అధికారులు, సిబ్బందికి బదిలీలు కావడంతో తనిఖీలు నిలిచిపోయాయి. దీంతో పరిస్థితి ఎప్పటిలాగే తయారైంది.

**సానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై వ్యాపారి దాడి..**

ప్లాస్టిక్ తనిఖీల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఓ హెూల్‌సేల్ షాపునకు వెళ్లిన మున్సిపల్ అధికారిపై 2020 డిసెంబరు 7న చోటు చేసుకుంది. స్వచ్ఛ సర్వేక్షన్-2021లో భాగంగా స్థానిక శ్రీనివాస టాకీస్ రోడ్డు లోగల ఓ ప్లాస్టిక్ షాపులో అప్పటి సానిటర్ ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్, జవాను కుంటాల రాజలింగుల నేతృత్వంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పెద్ద మొత్తంలో ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు లభించడంతో కూపీ లాగిన సిబ్బంది షాపు వెనకాల ఉన్న మరో బిల్డింగులో మరింత స్టాకు ఉందని తెలుసుకున్నారు. దీంతో వారు అక్కడికి వెళ్లగాషాపు యజమాని సిబ్బందిని దుర్భాషలాడుతూ సానిటరీ ఇన్ స్పెక్టర్‌తో పాటు జవానునుపై భౌతికదాడికి పాల్పడ్డాడు. అంతటితో ఆగకుండా వ్యాపారి బూతులు తిడుతూ ఇద్దరిపై మళ్లీ దాడికి యత్నించాడు. దీంతో వెను దిరిగి నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి దాడికి పాల్పడ్డ వ్యాపారిపై ఫిర్యాదు చేశారు.



# ఉపాధిహామీ కూలీలకు 100 రోజుల పని కల్పించాలి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ఉపాధి కూలీలకు వంద రోజుల పని కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కాగజ్ నగర్ మండలం కోయవాగు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్న అభివృద్ధి ఫారం పాండ్ పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాలో ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కొనసాగుతున్న పనులలో ఉపాధి కూలీలకు వంద రోజుల పని కల్పించాలని తెలిపారు. వేసవికాలం దృష్ట్యా అధిక ఉష్ణోగ్రత సమయంలో ఉదయం, సాయంత్రం వేళలలో పనులు చేపట్టాలని, పని ప్రదేశాలలో ఉపాధి కూలీలకు త్రాగునీరు, నీడ, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు సౌకర్యాలు కల్పించాలని, అత్యవసర వైద్యసేవల నిమిత్తం ప్రథమ చికిత్స కిట్లను అం దుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలోని అర్హత గల అభ్యర్థులు ఈ నెల 14వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మండల కేంద్రాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకుని ప్రభు త్వం అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం చింతగూడ గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నర్సరీ పనులను పరిశీలించారు. వేసవికాలం అయినందున సకాలంలో మొక్కలకు నీటిని అందించి సంరక్షణ చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



### తుమ్మిడిహెట్టి వద్దనే

# ప్రాణహిత ప్రాజెక్టు నిర్మించాలి

### ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ కోదండరాం, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

జలసౌధ భవనంలో రాష్ట్ర సాగునీరు, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని గురువారం ఎమ్మెల్సీ కోదండరాం, సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు, తెలంగాణ జలసాధన సమితి అధ్యక్షులు గోవర్ధన్ కలిశారు. ఈ సందర్భంగా వారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తుమ్మిడిహెట్టి వద్దనే ప్రాణహిత ప్రాజెక్టు నిర్మించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అక్కడ ప్రాజెక్టు నిర్మించడంతో తూర్పు ఆదిలాబాద్ జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు సాగునీరు అందుతుందని, అలాగే మిగతా జిల్లాలతో పాటు హైదరాబాద్ నగరానికి నీరు సరఫరా చేయడం సాధ్యమవుతుందన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి త్వరలోనే ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంచిర్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ కేవీ ప్రతాప్ పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి



**జైపూర్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

పేద సంక్షేమమే ప్రభుత్వ ధ్యే యమని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మండలంలోని కుందారంలో నూతనంగా రూ. 20 లక్షలతో నిర్మించిన మహి ళా భవనాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి, అభివృద్ధికి పె ద్దపీట వేస్తుందన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. అనంతరం జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నాయకులు, కార్యకర్తలతో గ్రామంలో ర్యాలీ ని ర్వహించారు భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరి దన్నారు. అనంతరం ఐకేపీ మహిళలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానిం చారు. ఎంపీడీవో సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విద్యాసాగర్ రావు, ఏపీఎం రాజ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఫమండలంలోని కుందారం గ్రామానికి చెందిన మీనాక్షి గ్రేస్ కెప్టెన్ నుంచి ఇటీవల మేజర్‌గా పదోన్నతి పొందగా గురువారం ఆమెను ఎ మ్మెల్యే వివేక్ ఘనంగా శాలువాలతో సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

ఆర్టీసీ ప్రయాణీకుల నుంచి సలహాలు, సూచనలు, సమస్యలు తెలుసుకోవడానికి శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కే.వి. రాజశేఖర్ తెలిపారు. ఆసిఫాబాద్ డిపో పరిధిలోని మండలాల ప్రయాణీకులు 9959226006 నెంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలు, సలహాలు అందించాలన్నారు.



### హనుమాన్ జయంతి

# పోస్టర్ల ఆవిష్కరణ

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

కేస్లాపూర్ వీరంజనేయ స్వామి ఆలయం వద్ద ఈ నెల 12న నిర్వహించనున్న హనుమజ్జయం తి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మీ గురువారం తన నివాసంలో ఆలయ కమి టీతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ధర్మపురి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎమ్మెల్యే కొవ లక్ష్మికి ఆహ్వాన పత్రికను అందజేసి జయంతి ఉత్సవాలకు రావాలని కోరినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు పూర్తి చేశామని భక్తులు అధిక సంఖ్యలో ఈ జయంతి ఉత్సవాలకు విచ్చేసి స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షు లు అరిగెల నాగేశ్వరరావు నివాసంలో కూడా ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండ వెంకన్న, అలయ కమిటి ప్రముఖులు పిన్న వివేక్, ఏకీరాల శ్రీనివాస్, చిలుకూరి రాధాకృష్ణ చారి, మధు, మురళి గౌడ్, లక్ష్మణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో పోషణ పక్షం కార్యక్రమాన్ని

# పకడ్బందీగా నిర్వహించాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ వరకు జరుగుతున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఇన్చార్జ్ జిల్లా సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావులతో కలిసి సి.డి.పి.ఓ.లు, సమన్వయకర్తలు, సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు 15 రోజుల పాటు అంగన్వాడి కేంద్రాలలో కొనసాగుతున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు. మహిళ గర్భం దాల్చిన రోజు నుండి బిడ్డకు 2 సంవత్సరాల వయసు వచ్చే వరకు గడిచే బిడ్డ ఎదుగుదులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పోషణ్ ట్రాకర్ యాప్ వినియోగం, పోషకాహార లోపాన్ని నివారించడం, పిల్లలలో ఊబకాయాన్ని అరికట్టేందుకు ఆరోగ్యకరమైన జీవశైలిని రూపొందించడంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గర్భిణులు ప్రతినెలా బరువు పరిశీలించుకోవాలని, సమయానుసారంగా అవసరమైన పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. పిల్లలలో మానసిక, శారీరక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పిల్లల బరువు, ఎత్తు, చుట్టుకొలతలు పరిశీలించి ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి సకాలంలో పౌష్టిక ఆహారం, మందులు అందించి సాధారణ స్థితికి తీసుకురావాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్ కొరకు సంబంధిత కేంద్రం అంగన్వాడీ టీచర్ గుర్తింపు కార్డు అందించాలని తెలిపారు. ప్రాజెక్టు అధికారులు, సూపర్‌వైజర్లు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అంగన్వాడీల ద్వారా మహిళలు, పిల్లల సంక్షేమానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ.లు విజయలక్ష్మి, రేష్మ, మనోరమ, జిల్లా సమన్వయకర్త రజిత, ప్రాజెక్టు సహాయకురాలు శ్యామల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే
# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**అధికారులతో సమీక్షా సమావేశంలో కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాంతో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఆయుష్ వైద్యులు, ప్రధానమంత్రి జన్ మన్ వైద్య సిబ్బంది, సూపర్ వైజర్లతో వైద్య ఆరోగ్య సేవలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాలు, పీవీటీజీ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది పర్యటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖలో పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బంది ఉన్నారని, ఎలాంటి కొరత లేదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సత్వర చికిత్స అందించినప్పుడే పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించినట్లుగా భావించడం జరుగుతుందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని, సమయపాలన పాటిస్తూ విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది అధికంగా ఉన్నట్లయితే సిబ్బంది కొరత ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సర్దుబాటు చేయాలని తెలిపారు. వేసవికాలం దృష్ట్యా వడదెబ్బ బాధితులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, వడ దెబ్బకు గురికాకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, పంచాయితీ కార్యదర్శుల వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద విధులు నిర్వహించే వైద్యులు, సిబ్బంది గ్రామీణ ప్రాంతాలు, పి వి టి జి లు నివసించే ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు అందించాలని తెలిపారు. విధుల పట్ల అలసత్వం, నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్ వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## నీటి సంరక్షణ అందరి బాధ్యత

**సారంగాపూర్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
నీటి సంరక్షణ అందరి బాధ్యత అని ఇన్‌చార్జ్ డీఆర్డీఓ శ్రీనివాస్ అన్నారు. గురువారం సారంగాపూర్ మండలంలోని జౌలి గ్రామాల్లో వాటర్ షెడ్ యాత్ర కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు అనంతరం గ్రామాల్లో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు.. భూగర్భ జలాలను పెంచడం వాటర్‌షెడ్ పథకం ముఖ్య ఉద్దేశం. ఈ పథకం అమలయ్యే ప్రాంతంలో పడే ప్రతి చినుకునూ ఆ ప్రాంతంలోనే భూమిలోకి ఇంకేలా చేస్తారు. ఇందుకోసం కురిసిన కాస్తంత వర్షం వృథాగా పోకుండా అక్కడికక్కడే అడ్డుకట్ట వేసి చిన్న నీటి గుంటలు, అవసరం ఉన్నచోట చెక్ డ్యాం వంటి పనులు చేయడం ద్వారా భావితరాలకు నీటి కొడత లేకుండా చేసిన వారిమి అవుతామని అవగాహన కల్పించారు. ప్రతీ నీటి బొట్టును ఒడిసిపట్టాలన్నారు. వర్షం నీటిని వృథా చేయకుండా ఇంకుడుగుంతలు నిర్మించుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి బాలిక అహ్మద్, తాసిల్దార్ శ్రీదేవి ఎంపీడీవో లక్ష్మీకాంతరావు, డి.అర్.పి గంగాప్రసాద్, ఎంపీఓ అజీజ్ ఖాన్, ఏపీఓ లక్ష్మారెడ్డి, ఏపీఎం మాధురి, డివైఆర్ఓ నజీర్ ఖాన్, కార్యదర్శి సాయి ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ సురేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేపు వీర హనుమాన్ విజయ యాత్ర

**మంచిర్యాల, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఈ నెల 12న మంచిర్యాలలో వీర హనుమాన్ విజయ యాత్ర నిర్వహించనున్నట్లు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రేవల్లి రాజ లింగు తెలిపారు. గురువారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... శనివారం సాయంత్రం 5 గంటలకు మంచిర్యాలలోని హనుమాన్ జంక్షన్ ఐబీ చౌరస్తా నుంచి ఈ యాత్ర ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ విజయ యాత్రలో మాలధారణ చేసిన వారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్




జిల్లా కార్యదర్శి వేముల రమేష్, ఉపాధ్యక్షురాలు గొట్టిపర్తి కనకతార, విద్యాసాగర్, సురేష్, ముత్యం పద్మ, ముత్యం సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ మూల్యాంకనం పూర్తి

**నిర్మల్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఇంటర్ మూల్యాంకనం గురువారంతో ముగిసింది. జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాలలో మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గత నెల 21న ప్రారంభమై సుమారు 21 రోజులపాటు కొనసాగింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన సుమారు 1,35,000 జవాబు పత్రాలను అధ్యాపకులు మూల్యాంకనం చేశారు. జిల్లాలోని వివిధ కళాశాలల నుంచి 200 మంది అధ్యాపకులు స్పాట్ వాల్యుయేషన్లో పాల్గొన్నారు. మరో రెండు రోజులపాటు మాస్ కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. మూల్యాంకనం విజయవంతంగా పూర్తి చేసినందుకు డీఐఈవో జాదవ్ పరుశురాంను గజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. మరో 12 రోజుల్లో ఇంటర్ ఫలితాలు ప్రభుత్వం విడుదల చేసే అవకాశం ఉందన్నారు.



## కూలీలకు అంబలి పంపిణీ

**బెల్లంపల్లి, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూలీలకు అంబలి పంపిణీ చేశారు. 700 మంది కూలీలకు అంబలి పంపిణీ చేయడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. రూ.1500కు వైకుంఠ రథం అందుబాటులో ఉందని, బెల్లంపల్లి ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. వైకుంఠ రథం కావాలనుకున్నవారు 9949253573, 944 0001 309, 9550950950, 98494435337 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. అంబలి పంపిణీ కార్యక్రమంలో తిలక్ వాకర్ అసోసియేషన్ సభ్యులు గైని మల్లేష్, రత్నం రాజన్న, కంటే వాడ నగేష్ కుమార్, గెల్లి జయరాం యాదవ్, ముత్తి వెంకట రాజం, గరిగే రాజకుమార్, తిప్ప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలి

**జన్నారం, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
14న మండల కేంద్రంలో నిర్వహించనున్న అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు భరత్ కుమార్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. 14న అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు ప్రభుదాస్ ఇందయ్య, ప్రసాద్ రాజేశ్వర్ కరుణాకర్ పాత బాలరాజు, రమేష్ ప్రశాంత్, వెంకటేష్, శివ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



# మంచినీటి సౌకర్యం కల్పించడంలో కాంగ్రెస్ విఫలం

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్

**చెన్నూర్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
చెన్నూరు పట్టణానికి మంచినీటి సౌకర్యం కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని చోటా హనుమాన్ ఆలయంలో పూజలు చేసి గావ్ చలో భస్తీ చలో కార్యక్రమాన్ని ప్రారం భిం చారు. అనంతరం నాయకులతో కలిసి గుడి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. 9వ వార్డులోని ప్రజల ఇండ్లకు వెళ్లి ప్రధాని మోదీ అమలు చేస్తున్న పథకాల గురించి వివరిం చారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రానికి చేరుకుని పిల్లలతో మాట్లాడారు. చెన్నూరు పట్టణంలో ప్రస్తుతం నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్‌తో క లిపి 12 నీళ్ల ట్యాంకులు ఉన్నాయని, ఒక్క ట్యాంకు నుంచి కూడా బిందెడు నీరు రఆవడం లేదని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వినోద్ మంత్రిగా ఉన్నప్పుడు కోటి లింగాల నుంచి రూ. 4 కోట్లతో నిర్మించిన మంచినీటి పథకం చెన్నూరు పట్టణానికి సంవత్సర కాలం కూడా నీరు ఇవ్వలేదని, అది కాల గర్భంలో కలిసిపోయిందన్నారు. చెన్నూరు నుంచి వేలాది లారీల్లో ఇసుక ఇతర ప్రాంతాలకు వెళ్తుందని, కానీ ప ట్టణ ప్రజలకు మాత్రం ఇసుక రీచ్‌ను ఇవ్వకపోవడంలో ఆంతర్యమేమిటన్నారు. స్థానిక మున్సిపల్ కమిషనర్‌కు టాక్స్‌లు వసూలు చేయడం మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాపర్తి వెంకటేశ్వర్, మాజీ కన్సిలర్ కమ్మల




శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్, వెంకట నర్సయ్య, స్వరూపరాణి, శ్రీపాల్, శివకృష్ణ పాల్గొన్నారు.




# ఓటీటీలోకి వీరుడి కథ..

ఇటీవల కాలంలో థియేటర్లలో రిలీజై బాక్సాఫీసును షేక్ చేసిన సినిమా ఏదన్నా ఉంది అంటే అది 'ఛావా' అనే చెప్పాలి. బాలీవుడ్ స్టార్ విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రం ఎవరి అంచనాలకు అందనంత భారీ హిట్ అయింది. శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం కలెక్షన్ల వర్షం కురిపించింది. ఛత్రపతి శివాజీ మరణానంతరం ఆయన కుమారుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్ మొగల్ సేనను ఎలా ఎదుర్కొన్నాడు?.. ఆ సమయంలో అతడికి ఎదురైన పరిస్థితులు ఏంటి?.. శత్రుసైన్యంతో కుమ్మక్కై ద్రోహం చేసిందెవరు? అనేది దర్శకుడు అత్యద్భుతంగా చూపించాడు. ఈ సినిమా ఆడియన్స్‌ను విపరీతంగా అలరించింది. ఇక ఈ సినిమా రిలీజ్ అనంతరం ఎన్నో వివాదాలు, విమర్శలు వచ్చాయి.కానీ ఈ సినిమాకి కలెక్షన్లు మాత్రం ఎక్కడా తగ్గలేదు. ఇక థియేటర్లలో దూసుకుపోయిన ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడెప్పుడు వస్తుందా? అని సినీ ప్రియులు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో ప్రముఖ ఓటీటీ సంస్థ వారికి అదిరిపోయే సర్‌ప్రైజ్ అందించింది. ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ తేదీని అఫీషియల్‌గా అనౌన్స్ చేసింది. మూవీ యూనిట్‌తో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం.. ఈ చిత్రం ఓటీటీ హక్కులను ప్రముఖ స్ట్రీమింగ్ సంస్థ నెట్‌ఫ్లిక్స్ భారీ ధరకు కొనుగోలు చేసినట్లు తెలిసింది. దీంతో ఏప్రిల్ 11 నుంచి ఈ చిత్రం స్ట్రీమింగ్ ప్లాట్ ఫార్మ్ నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ నెట్ ఫ్లిక్స్ తాజాగా ఓ పోస్టర్ రిలీజ్ చేసింది. అందులో స్ట్రీమింగ్ తేదీని వెల్లడించింది.



# టాప్ సీక్రెట్ బయటపెట్టిన మిల్కీబ్యూటీ..

తమన్నా తన 20 ఏళ్లు సినీ ప్రయాణానికి పూర్తి చేసుకొని – 'ఓదెల 2'(Odela 2)తో మరో సంచలన హిట్ అందుకోవడానికి సిద్ధమైంది. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో అనేక హిట్ చిత్రాల్లో నటించి మెప్పించిన మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా తన సినీ జీవితంలో 20 ఏళ్ల మైలు రాయిని చేరుకుంది. చిన్న వయసులోనే నటన రంగంలోకి అడుగుపెట్టిన తమన్నా ఇప్పటికీ పాప్‌పులారిటీ తగ్గకుండా కొనసాగుతుండటం విశేషం. తాజాగా తమన్నా కెరీర్‌కు 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో తన అనుభవాలను పంచుకుంది.ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి అప్పుడే రెండు దశాబ్దాలు పూర్తయ్యాయి. ఇది ఒక గొప్ప ఫీల్. కెరీర్ ప్రారంభంలో ఇంతదూరం వస్తానని అనుకోలేదు. కానీ నాకు 21 ఏళ్లు ఉన్నప్పుడు ఓ ప్రత్యేక సంఘటన జరిగింది అది నేను ఎప్పటికీ మరిచిపోలేను. నా జన్మదిన వేడుక సందర్భంగా ఇంట్లోనే ఉండగా ఓ పత్రికలో తమిళ చిత్రసీమలో నం.1 హీరోయిన్ అనే శీర్షికతో వచ్చిన కథనం చూసి ఎంతో భావోద్వేగానికి లోనయ్యాను. నిజంగా కళ్ళలో కన్నీళ్లు ఆపలేకపోయాను. అప్పటి నుంచే నటనను ఒక బాధ్యతగా తీసుకున్నాను. అదే నా లైఫ్ లో మోస్ట్ మెమోరబుల్ మూమెంట్," అంటూ తమన్నా చెప్పుకొచ్చింది.ఇక తమిళం, తెలుగు ప్రేక్షకుల్ని ఆకట్టుకునే విధంగా తమన్నా తాజా చిత్రం 'ఓదెల 2' (Odela 2) విడుదలకు సిద్ధమవుతోంది. సంపత్ నంది దర్శకత్వ పర్యవేక్షణలో తెరకెక్కిన ఈ సినిమాలో తమన్నా శివశక్తి అనే పాత్రలో కనిపించనుంది. మూవీ పై ఇప్పటికే మంచి హైప్ క్రియేట్ అయ్యింది. ఏప్రిల్ 17న థియేటర్లలో విడుదల కానున్న ఈ చిత్రం, తమన్నా కెరీర్‌లో మరో హిట్ అవుతుందా అన్నదే ఇప్పుడు అభిమానుల్లో ఆసక్తికర అంశంగా మారింది.



# పూరి సినిమాలో హీరోయిన్‌గా టబు!

ఒకప్పుడు టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ గా రాణించిన పూరి .. ప్రస్తుతం మంచి సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నారు. లైగర్, డబుల్ ఇస్మార్ట్ సినిమాలతో వరుస డిజాస్టర్లు చూశారు. ఈ క్రమంలో ఇటీవలే పూరి కోలీవుడ్ స్టార్ విజయ సేతుపతితో కలిసి తన నెక్స్ట్ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశారు. పూరి కనెక్ట్స్ బ్యానర్ పై ఛార్మి- పూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ కాంబో వినగానే.. పూరి ఏదో గట్టిగానే ప్లాన్ చేస్తున్నారని ఫ్యాన్స్ ఫిక్స్ అయిపోయారు. ఇదిలా ఉంటే తాజాగా ఈ ప్రాజెక్టుకి సంబంధించి మరో అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఇందులో హైదరాబాద్ బ్యూటీ టబు ఫీమేల్ లీడ్ గా నటించబోతున్నట్లు ప్రకటించారు. అయితే ఆమె నెగిటివ్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. త్వరలోనే సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ అందిస్తామని తెలిపారు. జూన్ లో ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభం కానుంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కనున్న ఈ మూవీని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు.



# చీరలో వావ్ !

నటి హెబ్బా పటేల్ సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫొటోలు షేర్ చేసింది. అందమైన చీరకట్టులో హెబ్బా అందాలు ఫిదా చేస్తున్నాయి. ఈ ఫొటోలు మీరు కూడా చూసేయండి. తరచూ సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫొటోలతో హెబ్బా గ్లామర్ షో.. తాజాగా చీర కట్టులో ఫిదా చేస్తున్న నటి. ఈ మధ్య సినిమాల్లో ఎక్కువగా కనిపించకపోయినా.. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టీవ్ గా ఉంటున్న బ్యూటీ. 'నేను నాన్న నా బాయ్ ఫ్రెండ్స్' సినిమాతో ఫుల్ క్రేజ్.. కుమారి 21f, ఓదెల రైల్వే స్టేషన్, ఎక్కడికిపోతావు చిన్నవాడా సినిమాలతో ఫేమ్. త్వరలో ఓదెల రైల్వే స్టేషన్ సీక్వెల్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న బ్యూటీ. తెలుగుతో పాటు తమిళ్, కన్నడ సినిమాల్లోనూ మెరిసిన ముద్దుగుమ్మ. కుమారి 21f, అలా ఎలా సినిమాలకు బెస్ట్ డెబ్యూ యాక్ట్రెస్ గా ఫిల్మ్ ఫెయిర్ అవార్డు అందుకున్న నటి.

# రెండు బైకులు ఢీకొని ఇద్దరి దుర్మరణం

## మరో ఇద్దరికి తీవ్ర గాయాలు



**ఇంద్రవెల్లి, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

ఇంద్రవెల్లి మండలం ధనోరా (బీ) గ్రామ సమీపంలో పిప్రి ఎక్స్ రోడ్ మలుపు వద్ద గురువారం రాత్రి రెండు బైకులు ఢీకొని ఇద్దరు మృతిచెందారు. 108 అంబులెన్స్ పైలెట్ అశోక్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇంద్రవెల్లికి చెందిన వ్యాపార వేత్త చింతవార్ దీపక్ (58), జాలం తాండ గ్రామానికి చెందిన తన మునిమ్ అజయ్ తో కలిసి ఆదిలాబాద్ నుంచి ఇంద్రవెల్లికి వైపు బైకు పై వస్తుండగా దనోరా (బీ) గ్రామానికి చెందిన షేక్ శాద ప్ (19) అనే యువకుడు మూత్నూర్ నుండి ఇం టికి వెళ్తున్న క్రమంలో ఎదురెదురుగా రెండు ద్విచక్ర వా హనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో చింతవార్ దీపక్, షేక్ సదప్ లు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. జాలం తండాకు చెందిన తండాకు చెందిన అజయ్‌కు తీవ్ర గాయాలు కాగా అంబులెన్స్‌లో ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసు కునే ఎస్ఐ సాయన్న ఘటనా స్థలానికి చేరుకొని జరిగిన రోడ్డు ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృత దేహాలను ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించినట్లు తెలిపారు.



## గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**చెన్నూర్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 70మంది గీత కార్మికులకు కాటమయ్య కిట్లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్లు గీత కార్మికులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేద న్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధి కారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సంస్కరణ సభకు నిధులు మంజూరు చేయాలి

**ఉట్నూర్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

ఇంద్రవెల్లి మండలంలోని హర్కాపూర్ గ్రామ సమీపంలో ఉన్న అమరవీరుల స్తూపం వద్ద సంస్కరణ సభ నిర్వహణకు నిధులు మంజూరు చేయాలని ఇంద్రవెల్లి అమరవీరుల ఆశయ సాధన కమిటీ చైర్మెన్ కనక తులసి రామ్ అన్నారు. ఈ మేరకు గురువారం ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తాను పీఓ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంద్రవెల్లి స్తూపం వద్ద ప్రతి సంవత్సరంలో ఏప్రిల్ 20న సంస్కరణ సభ నిర్వహిస్తు న్నామన్నారు. ఈ సభకు అధిక సంఖ్యలో ఆదివాసి ప్రజ లు, నాయకులు పాల్గొని నివాళి అర్పించడం జరుగుతుం దన్నారు. సభకు నిర్వహణకు ఐటీడీఏ నుండి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని పీఓ ను కోరారు. స్పందించిన త్వరలోనే కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహిస్తానని ఓ పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా కమిటీ చైర్మెన్ తులసి రామ్ ను సన్మా నించారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పుర్క బాపురావ్, రగల్ జెండా ప్రధాన కార్యదర్శి కొట్నక్ భారిక్ రావు ఉన్నారు.

## పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

### డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు

**నిర్మల్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో గురు వారం నిర్మల్ నియోజకవర్గంలోని 57 మంది లబ్ధిదారుల కు రూ. 21.82 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూనే, నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద నిధులు విడుదల చేస్తోందని తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీ దైన వైద్యచికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలు స్తుంద న్నారు. బాధితులు అవసరమైన సమయంలో సీఎం. రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ ,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది తదితరులు పాల్గొన్నారు.

## పైపులైన్ లీకేజీలతో తాగునీరు కలుషితం



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

సింగరేణి త్రాగునీటి పైపులైన్ లీకేజీతో తాగునీరు కలుషితమవుతున్నాయని అబ్రహం నగర్, సర్దార్ వల్లభాయ్ నగర్ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి యాజమాన్యం సుమారు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన పైపులైన్లకు కాలం చెల్లిపోవటంతో పైపులకు రంధ్రాలు పడ్డయని, అలాగే డ్రైనేజీ కాలువలో ఉన్న మంచినీటి పైప్‌లైన్ లీకేజీ కావడంతో నీరంతా కలుషితమవుతున్నాయని వాటివల్ల తాము అనారోగ్యం బారిన పడుతున్నామని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి ఉన్నతాధికారులు స్పందించి తమ కాలనీల్లో పైపులైన్లు మరమ్మత్తు చేసి డ్రైనేజీ నీరు మంచినీటి పైప్‌లైన్‌లో కలువకుండా చర్యలు తీసుకోవాలని కార్మికవాడ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి




**మందమర్రి, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని భారత ప్రభుత్వ పర్యావరణ శాస్త్రవేత్త శరత్ కుమార్ కోరారు. ఏరియాలోని జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పర్యావరణ పరిరక్షణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పర్యావరణం ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అధికారులకు వివరించారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. అంతకుముందు పర్యావరణ అవగాహనకు తొలిసారిగా వచ్చిన భారత శాస్త్రవేత్తను ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ మొక్క ను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, జిఎం కార్యాలయ అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌జీయూకేటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన




**ముథోల్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

నిన్న జరిగిన ఉన్నత విద్యామండలి సమావేశంలో బాగంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 800 మంది కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను అరెస్టు చేసిన నేపథ్యంలో, ఈ రోజు అన్ని యూనివర్సిటీలలో సంపూర్ణ బంద్ పాటించారు. ఆర్‌జీయూకేటీ-బాసరలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు యూనివర్శిటీ గేట్ వద్ద టెంట్ వేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా తమ సేవలను నిష్టగా అందిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమను గుర్తించలేదని, తాజాగా విడుదలైన జి.ఓ నంబర్ 21 ద్వారా తమ ఉద్యోగ భద్రతకు ముప్పు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. వారు డిమాండ్ చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట్ టీచర్లను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని, వారికి పేస్కేల్‌తో కూడిన ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.



## ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడిగా రాజు

**మంచిర్యాల, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులుగా పట్టణానికి చెందిన నందిపాట రాజును నియమిస్తూ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమొద్దీన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం పట్ల సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీముద్దీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సమాజంలోని నిరుపేదలకు సంస్థ తరపున సహాయం అందించేలా తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు సుద్దాల ప్రభుదేవ్, సభ్యులు అబిద్, జావిద్, చరణ్, చింటూ, కవి రాజ్ లు పాల్గొన్నారు.

## బీసీలకు ఎమ్మెల్సీ కవిత క్షమాపణ చెప్పాలి

**మంచిర్యాల, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**



బీసీల హక్కుల కోసం ఎన్నో ఏళ్లుగా ఉద్యమిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో ఢిల్లీలో జరిగిన బీసీల పోరు గర్జన సభ విజయాన్ని ఓర్వలేక ఎమ్మెల్సీ కవిత బీసీలపై అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పట్టణంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పదేండ్లు అధికారంలో ఉండి ఏనాడూ బీసీల కోసం పాటుపడకుండా కనీసం పూలే విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయలేని వాళ్ళు నేడు అధికారం పోగానే బీసీల పట్ల చూపించే కపట ప్రేమను బీసీ సమాజం గమనిస్తుందన్నారు. ఓ వైపు బీసీల హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని చెప్పుకుంటేనే మరో వైపు బీసీల కోసం ఏర్పాటు చేసిన సభలను కించపరిచేలా మాట్లాడటం సిగ్గు చేటన్నారు. ఎమ్మెల్సీ కవిత ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకోవాల న్నారు. బీసీ పోరు గర్జన సభ పట్ల చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పి బీసీల ఉద్యమానికి మద్దతు తెలిపి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ఆయన హితవు పలికారు.

# గ్యాస్ ధరల పెంపుపై సీపీఎం వినూత్న నిరసన



**ఆదిలాబాద్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను రూ. 50 పెంచడాన్ని నిరసిస్తూ, పెంచిన ధరను వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ వినూత్న నిరసన చేపట్టింది. భగత్‌సింగ్ నగర్‌లో గురువారం కట్టెల పొయ్యి పై వంట చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ధరలు పెంచుతూ పేదాల, మధ్యతరగతి ప్రజల నడ్డివిరుస్తున్నారని మండి పడ్డారు. కార్పొరేట్ బడావ్యాపారుల కోసం తాపత్రయ పడే బీజేపీ ప్రభుత్వానికి పేదల గురించి పట్టడం లేదని అన్నారు. గ్యాస్ సబ్సిడీ సైతం తొలగించి వేసింది అని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, నాయకులు మంజుల, బొజ్జ ఆశన్న, ప్రభు, ఆశన్న, అర్బా బేగం, పూసం సయ, రేణుక, మయూరి ఖాన్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.



## పిచ్చికుక్క దాడిలో నలుగురికి గాయాలు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మండలంలోని బట్వాన్‌పల్లి గ్రామంలో గురు వారం పిచ్చికుక్క నాలుగేళ్ల చిన్నారితో పాటు గుర్రాల మల్లక్క, సబ్బని ముకేష్, సంకురి లక్ష్మి, ప్రశాంత్ అనే వ్యక్తులను దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. గ్రా మంలోని క్రిస్టియన్ కాలనీ, గొల్లవాడ, తెనుగు వాడలో తిరుగుతూ పిచ్చికుక్క గ్రామస్తులను గాయపరిచింది. గాయపడ్డ వ్యక్తులను బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వారికి చికిత్స అందిస్తూ మెరుగైన చికిత్స కోసం మంచిర్యాలకు తరలించారు.

## 'బిల్లులు చెల్లించకుంటే జీపీ భవనాన్ని వేలం వేస్తా'

**నేరడిగొండ, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
మండలంలోని సావర్గం గ్రామ పంచాయతీ భవనం ని ర్మించి రెండున్నరేళ్లు గడుస్తున్నా బిల్లులు రాకపోవడం తో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆ గ్రామ మాజీ సర్పంచ్ కళ్యాణి మహేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. భవనాన్ని నిర్మించి అప్పుల ఊబిలో కూరుకు పోయినట్లు వాపోయారు. వడ్డీలు కట్టలేక జీవితం భారంగా మారిందని పేర్కొన్నారు. భవన నిర్మాణానికి, గ్రామ అభివృద్ధి పనులకు సంబంధించి దాదాపు రూ. 20 లక్షలు రావాల్సి ఉందని, వాటిని ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. లేనిపక్షంలో గ్రామపం చాయతీ భవనాన్ని వేలం వేస్తానని పేర్కొన్నారు.

## 'సమీకృతం' కోసం స్థల పరిశీలన



**కౌటాల, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
సమీకృత గురుకుల విద్యాలయం ఏర్పాటు కోసం గురువారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి కౌటాల మండలం కనికి, పెంచికల్పేట్ మండలం బొంబాయి గూడలో స్థలాలు పరిశీలించారు. కనికిలో ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించడంతోపాటు బొంబాయి గూడలో సర్వే నంబర్ 177లో స్థలం వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు 15 నుంచి 25 ఎకరాల స్థలం అవసరమవుతుందని తెలిపారు. స్థల పరిశీలన వివరాలను ఉన్నతాధికారు లకు నివేదిస్తామన్నారు. తహసీల్దార్లు పుష్పలత, వెంకటేశ్వరరావు, ఎంపీడీవో అల్బర్ట్ ఉన్నారు.

## గాలి వాన బీభత్సం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
పట్టణంలో గురువారం ఈదురు గాలులతో కురిసిన వర్షం దాటికి నష్టం వాటిల్లింది. పాత ఆంధ్రాబ్యాంకు ఎదురుగా గల షాపింగ్ కాంప్లెక్స్‌పై నిర్మించిన ఫ్లెక్సీ దిమ్మెలు కూలిపోయి కిందికి వంగాయి. వంగిన ఫ్లెక్సీ దిమ్మెలు కింద పడితే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేది. ప్రైవేటు షాపింగ్ కాంప్లెక్స్‌లపై వ్యాపారులు మున్సిపల్ అనుమతులు తీసుకోకుండానే యాడ్స్ కోసం ఫ్లెక్సీ దిమ్మెలను ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలోని కమ ర్షియల్ కాంప్లెక్స్‌లపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేందుకు వ్యాపారులు సిమెంటు దిమ్మెలను నిర్మిస్తున్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
పేదింటి ఆడబిడ్డ పెళ్లికి నగదు తో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి మోసం చేసిందని ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆరోపించారు. గురువారం జైనూర్, సిర్పూర్ (యు), లింగాపూర్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందని వాటిని అమలు చేయడంలో విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.కెసిఆర్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు.కార్యక్రమంలో ఆయా మండలాల తహశీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లిలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**ఆదిలాబాద్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
పీడిత వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ని ఏప్రిల్ 14న ఘనంగా అన్ని గ్రామాలలో, మండల కేంద్రాలలో అన్ని కమిటీలు కలిసి పెద్ద మొత్తంలో నిర్వహించాలని మాల సంక్షే మ సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేశ్ పిలుపునిచ్చారు. జిల్లా మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘ భవ నంలో గురువారం కార్యవర్గ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ఇంద్రవెల్లిలో ఏప్రిల్ 14న సాయం త్రం అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి ముఖ్యఅతిథిగా హాజర వుతున్నారని తెలిపారు. జిల్లా, మండల, గ్రామ కార్యవర్గ సభ్యులు పాల్గొని విజయవంతం చేయలని కోరారు. ఈ సమావే శంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి సుధాకర్, గౌరవాధ్యక్షులు మేకల మల్లన్న, కోశాధికారి ప్రభాకర్, వ్యవస్థాపక అధ్యక్షులు దేవన్న, అసోసియేట్ అధ్యక్షులు అశోక్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

## మొక్కలు ఎండిపోకుండా చూడాలి



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
వర్షాకాలం సీజన్ ప్రారంభమయ్యే నాటికి నర్సరీలో మొక్కలు సిద్ధం చేయాలని జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ అన్నారు. మండల కేంద్రంలోని అటవీశాఖ సెంట్రల్ నర్సరీని గురువారం సందర్శించారు. నర్సరీకి నిర్దేశించిన మొ క్కల వివరాలను తెలుసుకున్నారు. నర్సరీలో రెండు లక్షల మొ క్కలు సిద్ధం చేస్తున్నట్లు డిప్యూటీ ఆర్వో భానేశ్ తెలిపారు. డీఎ ఫ్వో మాట్లాడుతూ ఖాళీ బ్యాగులు లేకుండా వందశాతం మొ క్కలు నాటాలన్నారు. ఎండల తీవ్రతకు చనిపోకుండా నీళ్లు పట్టాలని సూచించారు. నర్సరీ చుట్టూ ఉన్న ఫెన్సింగ్ అక్కడ క్కడ చెడిపోవడంతో, నర్సరీ లోకి పశువులు రాకుండా మర మ్మతులు చేయించాలని ఆదేశించారు. నిర్వహణ బాగుందని అభినందించి, ఇదే తరహాలో మొక్కలు జాగ్రత్తగా కాపాడాలని సూచించారు. బీట్ అధికారులు తిరుపతి, స్వాతి పాల్గొన్నారు.

## ఎస్ఏ-2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**జన్నారం, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
మండలంలోని తపాలాపూర్ జడ్పీ పాఠశాలలో ఎస్ఏ-2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని ఎంఈవో విజయకుమార్ అ న్నారు. గురువారం ఆయన తపాలాపూర్ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న పరీక్షలను పరి శీలించి ఉపాధ్యా యులకు సూచనలు చేశారు. 9వ తరగతి విద్యార్థులకు బెస్ట్ సిలబస్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు.



## మార్లవాయిని సందర్శించిన యూపీ బృందం సభ్యులు

**జైనూర్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
జాతీయ, రాష్ట్ర, జిల్లాస్థాయిలో పలు అవార్డులు అందు కున్న మండలంలోని మార్లవాయి గ్రామ పంచాయతీలో గురువారం ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రజాప్రతినిధుల బృం దం పర్యటించింది. ముందుగా ఆదివాసీల ఆత్మ బంధువు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ దంపతుల విగ్ర హాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం పల్లె ప్రకృతి వనం, నర్సరీ, డార్ఫ్ స్మారక భవనం, రీడింగ్ రూమ్, గుస్సాడీ శిక్షణ కేంద్రం, ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలిం చారు. వారివెంట డీఆర్డీవో దత్తారావు, డీపీవో భిక్షపతి గౌడ్, తహసీల్దార్ బీర్షావ్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కనక ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**మామడ, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ హైమద్ అన్నారు. గురువారం మండలంలోని కొరటికల్ గ్రామం లో వా టర్ షెడ్ యాత్రను ఆయన ప్రారంభించి మాట్లా డారు. ప్రకృతిని కాపాడాలని వాటి వల్ల అనేక రకాల ఉప యో గాలున్నాయని నీటిని పొదుపుగా వాడుకోవాలన్నా రు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి నీటి సంరక్ష ణపై గ్రామస్తులకు పలు సూచనలు చేశారు.. ఈకార్యక్ర మంలో డి ఆర్ డి ఓ, డిపిఓ, ఎంపీడీవో, అటవీ శాఖ అధి కారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**మంచిర్యాల, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**
పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని భారత ప్రభుత్వ పర్యావరణ శాస్త్రవేత్త పి శరత్ కుమార్ కోరారు. ఏరియాలోని జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పర్యావరణ పరిరక్షణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పర్యావరణం ప్రాము ఖ్యత, పర్యావరణ పరిరక్షణ కు తీసుకోవలసిన జాగ్ర త్తల గురించి అధికారులకు వివరించారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. అంతకుముందు పర్యావరణ అవగాహనకు తొలిసారిగా వచ్చిన భారత శాస్త్రవేత్తను ఏరియా జనరల్ మేనేజర్ జీ.దేవేందర్ మొక్కను అందజేసి శాలు వాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జిఎం విజయ ప్రసాద్, జిఎం కార్యాలయ అన్ని డిపార్ట్మెంట్ల హెచ్ఓడిలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలి





- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- ట్రాఫిక్ పోలీసులకు ఎండ తీవ్రత నుంచి ఉపశమనానికి కూలింగ్ కంటి అద్దాల అందజేత

**ఆదిలాబాద్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

ట్రాఫిక్ సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ విధులను నిర్వర్తించా లని, ఒకవేళ ప్రజలు దురుసుగా ప్రవర్తించిన ఎడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. స్థానిక పోలీసు హెడ్ ఆఫీస్‌లో ట్రాఫిక్ సిబ్బందితో జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించి, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై దిశ నిర్దేశం చేశారు. ఎండా కాలంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి ఎండ తీవ్రతను తట్టుకునేలా నాణ్యతతో కూడిన కూలింగ్ గ్లాస్‌లను ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రస్తుత ఎండాకాలం దృష్ట ట్రాఫిక్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎండలలో కళ్ళుకు రక్షణగా ఈ కంటి అద్దాలు ఉపయోగపడతాయన్నారు. కంటి అద్దాలు అతినీలలోహిత కిరణాల వలన జబ్బులు వచ్చి అనారోగ్యానికి గురి కాకుండా కాపాడతాయని తెలిపారు. ఈ అద్దాలను సిబ్బంది ప్రతి ఒక్కరి సద్వినియోగ పరచుకోగలరని వీటివల్ల దుమ్ము, దూళి పడి కంటికి ఎలాంటి ప్రమాదం కలగకుండా ఉంటుందని తెలిపారు. పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు ఎత్తకుండా ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. విధులు నిర్వర్తించే క్రమంలో బాడీ ఆన్ కెమెరాలను ధరించి డ్రంక్ అండ్ డ్రైవ్‌టెస్టులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో డిఎస్పీ జీవన్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్, ఎస్ఐ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఐటీడీఏ పీవోకు నివేదిక అందజేత

- ఇటీవల ఆశ్రమ పాఠశాలల్లో తనిఖీ
- నివేదిక అందించిన పారాలీగల్ వాలంటీర్లు



**నిర్మల్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వేసవి సెలవుల్లో పరిష్కరించాలని జిల్లా పారాలీగల్ వాలంటీర్ల బృందం సభ్యులు గురువారం ఐటీడీఏ పీఓ ఖుష్బూగుప్తాను కోరా రు. జిల్లా న్యాయ సేవాసాధికార సంస్థ చైర్మన్, న్యాయమూర్తి రాధిక ఆదేశాల మేరకు ఇటీవల 22 మందితో కూడిన పారాలీగల్ వాలంటీర్లు జిల్లాలోని 17 ఆశ్రమ పాఠశాలలను పరిశీలించారు. ఈమేరకు సదరు నివేదికను న్యాయమూర్తితోపాటు కలెక్టర్ అభిలాషఅభినవ్కు అందించారు. అనంతరం ఉట్నూర్ వెళ్లి ఐటీడీఏ పీవోను కలిసి సమగ్ర నివేదిక అందించారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల్లో పరిస్థితులను బృందం సభ్యుడు, పెన్షనర్స్ సంఘం జాతీయనేత ఎంసీ. లింగన్న ఆమెకు వివరించారు.

# ఈ నెల 24 నుంచి వేసవి సెలవులు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రంలో ఎండలు మండిపోతున్న వేళ ఈనెల 24 నుంచి ప్రభుత్వ, ప్రైయివేట్, ఎయిడెడ్ స్కూళ్లకు వేసవి సెలవులు ఇస్తున్నట్లు గురువారం ప్రకటించింది. వేసవి సెలవులపై రకరకాల ప్రచారాలు జరుగుతున్న నేపథ్యంలో అధికారిక ప్రకటన జారీ చేసింది. ఏప్రిల్ 24వ తేదీ నుంచి సెలవులు ప్రారంభమవుతాయని, జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం అవుతాయని పేర్కొంది. అకడమిక్ క్యాలెం డర్ ప్రకారమే షెడ్యూల్ ఖరారు చేసినట్లు వెల్లడించింది.

# జూమ్ మీటింగ్‌లో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే




**ఉట్నూర్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

సన్నబియ్యం, రబీ పంట కోతలు పూర్తయిన సందర్భంగా నీటి పారుదల - పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పథకం విజయవంతంగా పూర్తి అయిందని అన్నారు. రబీ పంట కోతలు పూర్తయిన సందర్భంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే కలెక్టర్ లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లో తీసుకెళ్ళి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# భక్తిశ్రద్ధలతో మహావీర్ జయంతి



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

మహావీర్ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలో మార్వాడీలు గురువారం ఘనంగా నిర్వహించారు. జైన్ మందిర్ నుండి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేశారు. జైన్‌మందిర్‌లో ప్రత్యేక పూజలు చేపట్టారు. మహావీర్ జయంతి సందర్భంగా భక్తులకు పండ్లు, ప్రసాదం పంపిణీ చేశారు.



# హామీ ఇచ్చారు.. దాహార్తి తీర్చారు

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపిన డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసుల**

**ఖానాపూర్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసుల దాహార్తి తీరింది. ఇటీవల ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఇచ్చిన హామీ మేరకు గురువారం ఆ కాలనీలో రెండు బోర్లు వేయించారు. దీంతో కాలనీవాసుల దాహార్తి తీరినట్లు అయింది. ఇటీవల తమకు నీటి ఎద్దడి ఉందని కాలనీవాసులు ఎమ్మెల్యేకు విన్నవించుకున్న నేపథ్యంలో ఎమ్మెల్యే స్పందించి హుటాహుటిన మున్సిపల్ నిధులలోంచి బోర్‌లు వేయించి నీటి ఎద్దడి సమస్య పరిష్కరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగల భూషణ్, వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, మున్సిపల్ మాజీ చైర్మన్ అంకం రాజేందర్, నంది రామయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యూసుఫ్ ఖాన్, కే గంగ నరసయ్య, నాయకులు షౌకత్ బాషా, షబ్బీర్ భాష, యూనుస్, తదితరులు ఉన్నారు.

# ఆదిలాబాద్ ట్రైనీ కలెక్టర్‌గా సలోని చాబ్రా

**ఆదిలాబాద్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**



ఆదిలాబాద్ జిల్లాకు ట్రైనీ కలెక్టర్‌గా 2024 ఐఏఎస్ బ్యాచ్ అధికారిణి సలోని చాబ్రాను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. శిక్షణ నిమిత్తం జిల్లాకు రానున్న ఆమె ఏడాది పాటు ఇక్కడ అందుబాటులో ఉండనున్నారు. మే 2న కలెక్టర్ రాజర్షి షాను కలిసి రిపోర్టు చేయనున్నట్లు సమాచారం. ఇది వరకు ఇక్కడ ట్రైనీ కలెక్టర్‌గా అభిగ్యాన్ మాలవియా ఉన్నారు.

# ఆదిలాబాద్ ఎల్ఐసీకి జాతీయ స్థాయిలో గుర్తింపు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 10 (ప్రభాత సమాచారం)**

భారతీయ జీవిత బీమా సంస్థ ఆదిలాబాద్ శాఖకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో వ్యాపారపరంగా జాతీయ స్థాయిలో 25వ ర్యాంక్, సౌత్ సెంట్రల్ జోన్‌లో నాలుగో ర్యాంక్ లభించింది. గడిచిన ఆర్థిక సంవత్స రానికి గాను 8వేల పాలసీల లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు ఆదిలాబాద్ శాఖ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఏవీఎస్ సుధాకర్ తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఈ లక్ష్యాన్ని చేరుకొని 4వ బ్రాంచ్‌గా, కరీంనగర్ డివిజన్‌లో ఏకైక బ్రాంచ్‌గా ఆదిలాబాద్ చరిత్ర సృష్టించినట్లు పేర్కొన్నారు. అంతకుముందు ఎల్ఐసీ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు.